Reg. No. 1118

దినపత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Wednesday, 8-9-43 No. 134

భారత స్వయంనిర్ణయహక్కు బ్రిటిషు కార్మికుల తీర్మానాలు

లండను, సెప్టెంబరు 7:—

ఇంగ్లాండులోని రహదారుల జనరలు కార్మికుల సంఘమువారు ఈ క్రింది తీర్మానమును సోతుపోర్టునద్ద సమావేశమైన అఖిల బ్రిటిష్ కార్మిక మహాసభలో ప్రతిపాదించిరి.

"భారతదేశీయులు తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకొనుటకు హక్కుదారులైయున్నారని బ్రిటిషు కార్మిక మహాసభవారి స్థిరాభిప్రాయమైయున్నది. ఈసిద్ధాంతమును బ్రిటిషు గవర్నమెంటువారున్ను, బ్రిటిషు పార్లమెంటున్ను కూడా స్పష్టంగా అంగీకరించినందుకు చాలా సంతృప్తికరముగా నున్నది.

భారతీయులు స్వపరిపాలన కోరుచున్నారు. గనక, వారికోరికలు ఫలించవలెననియే యీ కార్మిక మహాసభవారు కోరుచున్నారు. భారతీయుల క్షేమాభివృద్ధికై తోడ్పడవలెనని ఈ సభవారు కోరుచున్నారు. భారతీయుల ఆశయములకున్ను నాజీఫాసిస్టు ప్రభుత్వాల అపజయమునకున్ను అభేద్యమైన సంబంధము కలదు. అట్టి అపజయమునకై భారతీయుల సంపూర్ణ సహకారము అత్యంతావశ్యకము. కనుక, భారతదేశమునకు సంబంధించిన రాజకీయ సమస్యల నన్నింటిని త్వరగా తృప్తికరముగా పరిష్కరించు నిమిత్తమై భారతదేశ ప్రతినిధులతో స్నేహభావంతో సంప్రతింపులను చర్చలను వెంటనే సాగించుటకు గవర్నమెంటువారు వెంటనే పూనుకొనవలెనని యీ సభవారు కోరుచున్నారు.

పొగాకుఫ్యాక్టరీల కార్మికసంఘమువారు యీ క్రింది తీర్మానమును ఈ బ్రిటిష్ కార్మిక మహాసభలో ప్రతిపాదింపనున్నారు.

ఇండియాకు కొత్త వైస్రాయిగా వావెలును నియమించినందుకు ఈ సభవారు సంతోషిస్తున్నారు. కాని, యీ భారతదేశము యొక్క భవిష్యత్తునూర్చి గవర్నమెంటువారి ధోరణి మారనందున ఈ సభవారు విచిల్లుచున్నారు. ఫాసిస్టు రాజ్యాలతో ఇప్పుడు మనము చేయుచున్న యుద్ధములో భారతీయుల సహాయమును మనము పూర్తిగా పొందగల్గుటకై మనము వెంటనే భారతదేశంలోని రాజకీయ ఖైదీలనందరిని విడుదల చేయవలెను. భారతీయులు స్వతంత్రేచ్ఛగా కోరుకొన్న ప్రతినిధులతో జాతీయప్రభుత్వవర్గమును ఏర్పాటు చేయవలెను. అట్టి కొత్త ప్రభుత్వవర్గమునకు అధికారాలు క్రితపట్టి నొసంగవలెను. ఇట్టి అధికార స్వాతంత్ర్యమును వారి కొసంగుటవల్ల ఆ దేశములోని ఆహారమైన జనాంగబలము యావత్తు మనకు యీ యుద్ధములో అండగా నుండగలదు. మనయుద్ధ విజయమునకు అత్యంతావశ్యకమైన ఆయుధములను ఎక్కువగా ఉత్పత్తి చేయుటకును, ఇతర ముఖ్యమైన సాధన సామగ్రులను సప్లయి చేయుటకును భారతదేశము ఆధారభూతమగును.

జనరలు కార్మికసంఘమువారు మొదటి తీర్మానమును ప్రతిపాదించెదరు. ఈజనరలు కార్మికసంఘములో లక్షలకొలది సభ్యులున్నారు. ఇది చాలా పలుకుబడిగలసంఘము. బ్రిటిషు మంత్రివర్గములో నొకరైయున్న ఎన్నెస్టు బెవిను గారు యీ సంఘంలోని సభ్యులై యున్నారు.

(2-వ కాలం తరువాయి)

బెజవాడలో చేతికాకితం తయారుచేయు ఫాక్టరి

రెండునెలలలో ప్రారంభింప ప్రభుత్వ సంకల్పం

(స్వకీయవిలేఖరి)

బెజవాడ, సెప్టెంబరు 5:—

మద్రాసు ప్రభుత్వమువారు బెజవాడయందు చేతికాగితపు పరిశ్రమ నొకదానిని త్వరలో స్థాపించనున్నారు.

ఈ సందర్భమున ప్రభుత్వమువారిచే నూతనముగా నియోగింపబడిన ప్రత్యేకాధికారియైన శ్రీ టి. వెంకాజీగారు ఈదినమున బెజవాడకు వచ్చిరి. ఈ పరిశ్రమను స్థాపించుటకు సుమారు 58 వేల రూపాయిలు ప్రభుత్వమువారు మంజూరుచేసియున్నారు దీనికి కావలసిన మిషినరీని ఆంధ్రఇంజినీరింగు కంపెనీ బెజవాడ వారు తయారుచేయుటకు అంగీకరించినట్లు కూడా తెలియుచున్నది. పరిశ్రమ కట్టుటకు స్థలనిర్ణయము కూడా వారమదినములలో పూర్తియగునని యీయా, వెంటనే పని ప్రారంభించుటకు యేర్పాట్లు కూడా చేసిరని తెలియుచున్నది. ఈ పరిశ్రమయందు సుమారు 200 ల మంది పని చేయవలసియుండునని యీయా సుమారు అరవన్ను కాగితము రోజుకు తయారగునని వెంకాజీగారు మా విలేఖరితో చెప్పిరి.

సలహాలు కూడ ఇవ్వబడును

ఈ పరిశ్రమ కేంద్రమునందు వ్యాపార దృష్టితో కాగితము తయారుచేయవలసి కాకుండా తదితర స్వంత చేతి కాగితపు పరిశ్రమదారులకు సలహాలు కూడా యీయబడును. దీనికి ప్రత్యేకముగా ప్రదర్శనాశాలకూడా ఈ పరిశ్రమయందు చేర్పబడుచున్నది.

మద్రాసు రాష్ట్రంలో యిటువంటి పరిశ్రమలు నాలుగుచోట్ల స్థాపించనున్నారు. బెజవాడలో కట్టబోయేది మొదటిది. రెండోది

(1 వ కాలం చూడుడు)

ఇటలీలో మరోవైపు దండయాత్ర?

అమెరికాసైన్యంనేపిల్సువైపుకు: పామీ మిత్రసేనల స్వాధీనం

లండను, సెప్టెంబరు 7:—

దండయాత్రాసన్నాహములతో ఏడవ అమెరికనుసైన్యము నాపలమీద బయలుదేరినదనియు ఇటలీలో నేపిల్సునేవుకు చేరుకొనజూచుచున్నదనియు స్విజర్లాండులో సమాచారము తెలిసినది. దక్షిణఇటలీలో అప్పుడు బ్రిటిషుసైన్యము పోరుచుండగా ఇటలీలో ఇంకను ఉత్తరమున అమెరికను సైన్యము యుద్ధము బయలుదేరదీయుట మిత్రమండలికి చాలా సంతోషప్రదమైన విషయము.

ఇట్లు జరుగునటంకు జర్మను రేడియో చెప్పిన వార్తకూడ ఉపబలముగానున్నది మధ్యధరాసముద్ర పశ్చిమభాగమున మిత్రనావల సంచారము మిక్కుటముగానున్నదని జర్మనురేడియో చెప్పెను.

వాషింగ్టనుపోస్టు అను అమెరికను పత్రిక ఒక సంగతి బయటపెట్టినది. "దక్షిణఇటలీలో కలాబ్రియాలో బ్రిటిషువారు ఎక్కువ సేపును ఉపయోగించకపోవుటవల్ల జర్మనీ ఇటలీలకు ఆ సుమానము ఉదయించినది. కలాబ్రియాలో యుద్ధము చేయుచున్నట్లే నటించి ఇటలీపై వేరొకచోట పెద్దదెబ్బ కొట్టుట మిత్రమండలి ఉద్దేశ్యమని వాటి అనుమానము. అట్లు జరిగినపుడు ఉపయోగించుటకుగాను జర్మనులు ఇటాలియనులు తమసేనలను నిలువయుంచుచున్నారు. తొందరపడి కలాబ్రియాలో శత్రువు తనబలము నుపయోగించక వెనుకకు తగ్గుటకు కారణమిదే."

ఇటలీకి పడమరగానున్న సార్డీనియాదీవి ఆక్రమణమునకుగూడ ఈ ఏడవ అమెరికను సైన్యము పూనుకొనవచ్చును.

ఇటలీలో పామీని మిత్రసేనలు ఆక్రమించెనని అల్జియర్సు రేడియో ప్రకటించెను.

డెలియానోవా కూడా ఆక్రమింపబడెనని ఆ రేడియో డెలిపెను. మిత్రసేనలు ఇటలీలో 9 మైళ్లు పురోగమించిన లాసున దెలుపుచున్నది.

బ్రిటిషు కెనెడియను సేనలు ఇటలీ అగ్రమునందు ఉత్తరముగా తోసుకొని పోతూ 6 మైళ్లు పురోగమించి యీ వారాళ పామీని ఆక్రమించినవి.

గత శుక్రవారం రెగ్గియోవద్ద దిగిన స్థలమునుండి యిప్పటికి 40 మైళ్లు మనసేనలు పురోగమనం సాగించియున్నవి.

లోపలి ప్రదేశమునందు మిత్రసేనలు ఆస్ప్రోమాంటే కొండల పశ్చిమ పార్శ్వమున వెళ్లుతూ డెలియానోవా గ్రామాన్ని ఆక్రమించుకొన్నవి.

నేపుల్సుప్రాంతంపై దాడులు

మిత్రవిమానాలు నిన్నటిరోజున నేపుల్సు ప్రాంతమునగల విమానాశ్రయాలు, రహదారులపై మరికొన్ని దారుణమైన దాడులు జరిపెననియు, ప్రతిఘటన సాగిన శత్రు పోరాటవిమానాలలో 10 ధ్వంసం గావింపబడెననియు ఉత్తరాఫ్రికా మిత్రకార్యాలయము ప్రకటన దెలుపుచున్నది.

అనేక విమానాలు నేపుల్సు పాలెర్మోలపై దెబ్బతీసి నష్టంకలిగించెనని ఇటాలియను ప్రకటన దెలిపెను.

ఇటలీ పాదమునసబారి అనుస్థమును అమెరికను బాంబుల్లు తీవ్రముగా బాంబు చేసెను. రైల్వేజంక్షను పరిసర భవనాలు ఎక్కువగా పాడయ్యెను.

ఇటలీ లొంగుబాటుకై ఎదురు చూచుచున్నారు

అమెరికాలో చర్చిలు వంకాయుకు కారణము

ప్రపంచశాంతి రక్షణ విధానమును గురించి రూజ్వెల్టుతో చర్చలు

వాషింగ్టన్, సెప్టెంబరు 7:—

బ్రిటిషుప్రధాని చర్చిలుగారు అమెరికా సంయుక్తరాష్ట్రములను ముఖ్యపట్టణమగు వాషింగ్టనుకు తిరిగివచ్చిరి. అలసటతో పడుండక ప్రభుత్వభవనమునకుపోయి రూజ్వెల్టుగారితో ఒక గంటసేపు ముచ్చటించిరి. బ్రిటిషు అమెరికను సైనికాధికారుల మధ్య సంప్రతింపులు ఇంకను జరుగునని రూజ్వెల్టుగారి కార్యదర్శియగు స్టీఫెన్ ఎర్లీగారు తెలుకపరచిరి. చర్చిలుగారు అమెరికా సంయుక్తరాష్ట్రములలో ఎంతకాలము ముండవచ్చునని అడుగగా అంగుకు ఎర్లీగారు జవాబు చెప్పలేదు. చర్చిలుగారు రింగ్లండుకు పోవలసిన అత్యవసరమైన కారణములేమియు ఇప్పుడేమియు లేవనియు, అమెరికా సంయుక్తరాష్ట్రములలో ఇంతకాలము తాము ఉందుము అని వారు మొదట ఊహించినదేననియు ఎర్లీగారు చెప్పిరి.

స్టాలినుతో సమావేశమునకు దారి

చర్చిలుగారును తానును రష్యాప్రధాని స్టాలిను ఒకచోట సమావేశమగుటకుగాను స్వీడెన్ సమావేశానంతరమునుండి ప్రయత్నములు జరుగుచుండెననియు, ఇక 48 గం॥లో ఆ ప్రయత్నములు ఫలోన్ముఖము కావచ్చునని యు రూజ్వెల్టుగారు నేడు చెప్పినమాటల వల్ల ద్యోతకమైనది.

ఇటలీతో సంధిసంభాషణలు?

రూజ్వెల్టుగారితో సంభాషించుచు చర్చిలుగారింకను ఇంగ్లండుకు పోకపోవుటను బట్టి వారిద్దరు ఏదోఒక మహత్తర సంఘటనకొరకు వేచియున్నట్లు విదితమగుచున్నది. ఇటలీ లొంగుబాటే, ఆ మహత్తర సంఘటనమై యుండవచ్చును. రేడియో ద్వారా, ఇటలీ, అడపాతడపా, పరోక్షముగా సంధిని అర్థించుచునే యున్నది ఆదికాక క్రైస్తవ మతసురువను పోపుగారి నివాసస్థానమునకు గవర్నరైన గాలెజీగారు ఇటలీ తరపున సంధి సంభాషణలు సాగించుటకై వాషింగ్టను వచ్చుచున్నారు. మొదట పెట్టుకొన్న కార్యక్రమము ప్రకారం రూజ్వెల్టుగారితో తమ సంభాషణలు ముగిసినను చర్చిలుగారు తమ దేశమునకు పోకపోవుట, ఇటలీ లొంగిపోయినచో అనుసరించవలసిన కార్యక్రమమును చర్చించుటకే యైయుండవచ్చును.

ప్రపంచశాంతిరక్షణ విధానము

మిత్రమండలి విజయము పొందినప్పటి నుండి పరిపూర్ణమగు సంధిపత్రము తయారుచేయు వరకుగల మధ్యకాలంలో, ప్రపంచములో ఎన్నటను కలవరములు పుట్టకుండ ఆగుటకును, అవసరమైనచో అందుకుగాను బలప్రయోగముకూడ చేయుటకును బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములమధ్య సంపూర్ణమగు ఒడంబడిక కుదిరినది. ఉభయదేశముల సమష్టి సైనికాధికార సంఘమునకు ఆ బాధ్యతను అధికారమును ఒప్పచెప్పెను.

సైనికబలముచే శాంతిని రక్షించువద్ధతి

బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములు తమ సైనికబలముచేతను, నేనను సప్లయి చేయగల ఇతర దేశముల సహాయముచేతను ప్రపంచములో శాంతికి భంగము కలుగకుండ రక్షింపజూచుచున్నదనుటకు సూచనలు కలవు. మధ్యధరా సముద్రప్రాంతమున శాంతిని రక్షించుటకు ఒక కమిటీని నియమించుచున్నారు. ఆ కమిటీలో రష్యాకు ప్రాతినిధ్యముండును. అటువంటి కమిటీని నియమించుచున్న సంగతిని రూజ్వెల్టుగారు నేడు బయటపెట్టిరి.

యుగోస్లేవియా రాయబారితో రూజ్వెల్టు సంభాషణ

వాషింగ్టను, సెప్టెంబరు 7:—

అమెరికా సంయుక్తరాష్ట్రముల అధ్యక్షులగు రూజ్వెల్టుగారు స్వతంత్ర యుగోస్లేవియా ప్రభుత్వపు రాయబారితో సంభాషించిరి. సంభాషణ వివరములు తెలియుట లేదు.

'స్వతంత్రభారతదేశం మిత్రమండలికుడిబుజం'

—లాస్కీ

'స్వతంత్ర భారతదేశం బహిరంగంగా మిత్రరాజ్యాలపక్షం వహించినట్టయితే, మిత్రమండలికి అమోఘమైన పక్కబలంగా వుంటుంది' అని సుప్రసిద్ధ బ్రిటిషు రచయిత ప్రొఫెసరు లాస్కీగారు కొత్తగా తాము రచించిన పుస్తకంలో వ్రాస్తున్నారు.

బెంగాలు ఆహారసమస్య

ప్రజాప్రతిధి మంత్రివర్గం నెలకొల్పవలెను

కొత్త గవర్నరుకు శ్యాంప్రసాద్ ముఖర్జీగారి లేఖ

కలకత్తా, సెప్టెంబరు 8:—

బెంగాలు కొత్తగవర్నరు సర్. రూథర్ ఫర్డుగారికి నేటిదినం డాక్టరు శ్యామప్రసాద ముఖర్జీగారొక బహిరంగలేఖ వ్రాసిరి.

బంగరాష్ట్రంలో క్షామం నానాటికి తీవ్రరూపము దాల్చుచున్నదనియు, క్షామ నివారణకై అనధికారుల ప్రయత్నములు అత్యల్పమగు ఫలితముల మాత్రము నొసగుననియు, ప్రభుత్వమువారే పూర్తిబాధ్యత వహించి ధాన్యం దిగుమతి సప్లయి సరఫరా విషయమై తృప్తికరమగు ఏర్పాటులు గావింపవలెననియు ముఖర్జీగారు ఈ లేఖలో కోరిరి.

మంత్రివర్గం

ప్రస్తుతం బెంగాలులోయున్న మంత్రివర్గం పూర్తిగ ప్రజలవిశ్వాసముపై ఆధారపడినది కాదనియు, నిజమగు ప్రజాప్రతినిధులతో కూడిన ప్రభుత్వవర్గ మేర్పడినగాని ఈ సమస్య పరిష్కరించుటకు అనుకూలపరిస్థితు లేర్పడవనియు ముకర్జీగారు సూచించిరి. ఈ మంత్రివర్గం అసమర్థమైనదని తోచిన గవర్నరుగారు మంత్రివర్గమును రద్దుచేసి తన ప్రత్యేకాధికారముల నుపయోగించి రాష్ట్రపరిపాలన బాధ్యతవహింపవలెనని డా. ముకర్జీగారు కోరిరి.

సౌమ్య పరిస్థితు లేర్పడుటకు ప్రజాసహకారం అవసరమనియు, ఇందులకు రాజకీయములలో ఏర్పడిన క్లిష్టస్థితిని తొలగింపవలయుననియు, కావున రాజకీయ ఖైదీలను విడుదలచేయుట అవసరమనియు ముకర్జీగారు తమ లేఖలో సూచించినారు.

లండను, సెప్టెంబరు 5:—

"మనకాలములోని విప్లవమునుగూర్చిన కొన్ని భావములు" అనే పేరుతో ప్రొఫెసరు హెచ్. జే. లాస్కీగారు కొత్తగా ఒక గ్రంథమును రచించిరి. అది ఇప్పుడే వెలువడినది. ఆగ్రంథంలో లాస్కీగారు యీ క్రింది విషయములను వ్రాసిరి.

స్వతంత్రమైన భారతదేశం మిత్రరాజ్యాలకు గొప్ప అండగానుండి అపారమైన బలమును చేకూర్చగలదు. మరొక విధముగా అట్టి సహాయసంపద మిత్రరాజ్యాలకు లభింపజాలదు. నేడు ఆంగ్లేయులు ప్రజాస్వాతంత్ర్యం కోసమున్ను ప్రజాస్వామ్యం ధర్మముల కోసమున్ను పోరాడుచు గాంధీజీని నిర్బంధించియున్నారు.

ఈ యుద్ధ సమయములో అత్యంత సునిశితమైన పరిశీలిత జ్ఞానముతో చాలా పెద్ద విషయములను గ్రహించవలసి యున్నది. కాని, బ్రిటిషువా రిప్పుడవలంబించిన ధోరణిని బట్టి వారికి అట్టి అవగాహనా శక్తి కలుగుటలేదు. ఇది ఎటువంటి దివ్యమైన తరుణమోవారు గ్రహింపగల్గుటలేదు. నేడు మనము పరిష్కరింపవలసిన యీ సమస్యలు అసాధ్యమైనవి. కావు. ఆ సందర్భమైన సమయములో యీ సమస్యలు బయలు దేరలేదు.

వెనుకటి సంగ్రామము ముగిసి క్రొత్త సంగ్రామము ప్రారంభమైన మధ్యకాలములో గడచిన సంవత్సరములయందు యీ వ్యవహార సమస్యను మనము పరిష్కరించలేదు. ఆ సమయం తప్పిపోయింది. తిరిగి యిప్పుడు క్రిప్సు రాయబారములు జరిగినవి కాన్ని, యీ భారతదేశ సమస్య ఏ పూర్వోత్తర వ్యవహారాల సందర్భముల వల్ల ఇప్పుడింత తీవ్రంగా తలయెత్తినదో బ్రిటిషువారు గ్రహింపజాలక పోయిరి. సర్ స్టాఫర్డు క్రిప్సుగారి రాయబారం ఫలించక పోవుటకు యీడు ప్రతిబంధకములు కలిగెను. (1) ఆయనపనికి ప్రత్యేకింపబడిన కాలనిర్ణయము (2) ఆయన నెరవేర్చుకొని రావలసిన

(4-వ పేజి చూడుడు)

సోవియటుసేన స్టాలినో పొలిమేరలపైన

మాస్కో, సెప్టెంబరు 7:—

యూక్రేను ఆగ్నేయప్రదేశమున, స్టాలినోనగర సరిహద్దుల దాకా రష్యనుసేన రాగలిగినది. ఈ సంగతిని రష్యను రేడియో ప్రముఖముగా ప్రకటించెను. దక్షిణరష్యాలో ఈప్రదేశములో తమసేనక్రిందులగుచున్న సంగతిని జర్మను సైనిక వ్యాఖ్యాత మరుగుపరచలేదు. జర్మను సైనిక ప్రకటన కూడ ఆ సంగతి ఒప్పుకొన్నది.

రష్యను టాంకులతోను కాల్బలములతోను ఘోరమగు యుద్ధము జరుగుచున్నట్లు చెప్పినది. రష్యను లింకను త్వరగా త్రోసికొని రాకుండ, ఓపినంతవరకు వారి గమనమును నిరోధించుటకు జర్మనులు పాటుపడుచున్నారు.

స్టాలినోనగరము రష్యను ఫిరంగిగుండ్లకు గురియైనది. డానెట్జుప్రాంతము బొగ్గుగనులకు ఇనుముగనులకు ప్రసిద్ధి. ఈ డానెట్జు ప్రాంతమునకు స్టాలినోనకుటాయమానము గొప్ప పారిశ్రామిక కేంద్రము. డానెట్జు ప్రదేశములో గనులను ఫ్యాక్టరీలను వదలుటకు ముందు, చేతనైనంతవరకు శత్రువు వాటిని ధ్వంసము చేయుచున్నాడు. రష్యను ప్రధాన సైన్యముకన్న ముందుగా పోయి రష్యను మోటారు సైకిలు దళము శత్రుసేనకు వెనుక ప్రక్కనచేరి శత్రువు సిద్ధముగా లేనిచోట, కోటలు లేనిచోట, యుద్ధము తెచ్చిపెట్టు సందర్భములు అనేకము.

డానెట్జు ప్రాంతంలో 2/3 వ వంతు రష్యనుల చేతిక్రిందకు వచ్చినది. చాలా త్వరలో పూర్తిగా వారి స్వాధీనమునకు వచ్చును. రోజుకు 15 మైళ్ల చొప్పున వారి పురోగమనము సాగుచున్నది. స్లావియాన్స్కు చుట్టు ప్రక్కల రష్యను ఉద్ధతి పారంభమైనది.

యూక్రేను మధ్యభాగమున ఖార్కావుకు ప్రదేశమున ఖార్కావుకు పడమరను నైరృతి దిక్కునను రక్షణశ్రేణుల ననేకమును శత్రువు కోల్పోయెను. జ్వెంకోవు పట్టణమును రష్యనులు తిరిగి పట్టుకొనిరి.

కీవువంకకు రష్యనులు

ఉత్తర యూక్రేనులో సుమీ ప్రదేశమున జర్మనులు పట్టుదలగా నిలువబడదలచినను వారి పట్టుదల రష్యనుల ఒత్తిడి ముందు కరగిపోవుచున్నది. డ్నీపరు సమీపమునగల చెర్నీగోవురాష్ట్రములో బాటూరిన్ జర్మనుల చేతినుండి జారిపోయెను. బాటూరిన్ కాన్రోటాపురు 10 మైళ్ళ ఈశాన్యము. ఇచ్చట బాక్‌మాన్‌ను చేరుకొనుట సోవియట్ సంకల్పమై యున్నది. అన్నిటికన్న కీవువంకకు పురోగమనమువారి ప్రధాన లక్ష్యము. ఆ పురోగమనము క్రమముగా సాగుచున్నది.

బ్రియాన్స్కు ప్రదేశము

మాస్కోరంగ దక్షిణభాగమున బ్రియాన్స్కుకు 25 మైళ్ల దక్షిణమున నవల్యా పట్టణము రష్యనుల వశమగుట ముఖ్యవిశేషము. బ్రియాన్స్కునుండి దక్షిణముగా పోవు రైలుమార్గము రెండుగా చీలునది ఇచ్చటనే.

స్మోలెన్స్కు నగరరక్షణకుగాను శత్రువు టాంకులను ఫిరంగులను విశేషముగా వాడుచున్నాడు. కాని అతని తిరుగుదాడులు ఫలించుటలేదు. ఆరు గొట్టములుగల ఫిరంగులనుకూడ జర్మను లుపయోగించిరి. జర్మనులకు ఫిరంగుల బలమిచ్చుట ఎక్కువ. శత్రుసేనలలో ప్రక్కలనుండి జొరబడుటకు రష్యనులిచ్చుట అవలంబించుచున్న యుద్ధతంత్రము.

ఫిన్లాండుసముద్రంలో నౌకాయుద్ధం

రష్యా ఉత్తరఅగ్రమున ఫిన్లాండు సముద్రంలో ఫిన్లాండు నౌకాదళమునకును సోవియటు నౌకాదళమునకును పరోక్షపోరాటముగా పోరాటము జరిగెను. కోస్తా ఫిరంగులుగూడ యుద్ధనావలకు తోడ్పడినవి. ఫిన్లాండు యుద్ధనావ ఒకటి మునిగిపోయెను. అందులో ఉన్న 25 గురు మరణించిరి.

శత్రునష్టం

జూలై ఆగస్టునెలలలో 8400 టాంకులను 5729 విమానములను 5192 ఫిరంగులను, 15,00,000 సైనికులను శత్రువు నష్టపడెను. ఈ సైనికులలో గాయపడినవారు మరణించినవారుకూడ కలరు. మరణించినవారిసంఖ్య 4 లక్షలు మించుచున్నది.

జపానుభయము

మిత్రమండలి ధైర్యము

న్యూయార్కు, సెప్టెంబరు 7:—

"జపానుప్రజలు సంతోషముగా నుండుటకు వీలులేదు. ఇకముందు ఘోరయుద్ధములు జరుగును." అని జపానురేడియో హెచ్చరిక చేసెను.

1944 లో ఆపాయప్రభావము

1944 లో ఆస్ట్రేలియాప్రధాని కర్టిను గారు బ్రిటను అమెరికాలకు వత్తురని అధికారరీత్యా తెలిసినది. ఆస్ట్రేలియాపై శత్రువను జపాను 1944 లో పసిఫిక్ రంగములో దెబ్బతిని బలహీనమగునని మిత్రమండలి అంచనా వేయుచున్నదని దీనిఅర్థము. శాంతిసమయమున పరస్పరసహకారమునకుగాను బ్రిటిషు సామ్రాజ్య దేశముల ప్రతినిధుల సంఘము నొకదానిని నెలకొల్పుటకు కర్టినుగారు బ్రిటనుకు రానెంచుటలో ముఖ్యోద్దేశ్యము.

మద్రాసు తనయుద్ధనావను కొన నిశ్చయించినది

ఇంతవరకు

రు. 1,11,95,500 లు

ఫరవాలేదు

అయితే

ఇంకా చాల ధనము కావలసియున్నది.

డిఫెన్సు బాండ్లు సర్టిఫికేట్లను కొనుడు.

రాష్ట్రీయప్రభుత్వ ఋణములు

1956 సం॥ 3% ఋణములు

రాష్ట్రములు	మొత్తము	జారీచేయు వల
మద్రాసుప్రభుత్వము	రు. 125 లక్షలు	రు. 99/8/-% చొ॥న
బొంబాయిప్రభుత్వము	రు. 350 లక్షలు	రు. 100/-% ,,
పంజాబు ప్రభుత్వము	రు. 250 లక్షలు	రు. 99/-% ,,
మధ్యపరగణాలు, బీరార్ ప్రభుత్వము	రు. 50 లక్షలు	రు. 99/-% ,,

ప్రతి ఋణమునకును 14-9-43 నుంచి వడ్డీ ఇవ్వబడును

ఒకదినము మాత్రమే, అనగా ది 14-9-43 నుంగళవారం మాత్రమే ఋణములు తీసికొనబడును. అదినము నందెప్పుడైనను, చందాలు, జారీచేసిన ప్రతి ఋణముల మొత్తమునకు యించుమించు వచ్చినవెంటనే, ఋణము తీసికొనుట ఆపివేయబడును.

చందాలు రొక్కముగాగాని, చెక్కులుగాగాని తీసికొనబడును.

పై తెల్పిన నాలుగు ఋణములకును దరఖాస్తులు ఉదయం 10 గంటల (స్టాండర్డు టైము) నుండి రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా, బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ ఆఫీసులవద్ద తీసుకొనబడును.

ఏ ప్రత్యేకరాష్ట్ర ప్రభుత్వపు ఋణమునకుగాని దరఖాస్తులు సదరు ఋణపత్రములు జారీచేయు రాష్ట్రీయునందలి ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచీలవద్దకూడ తీసికొనబడును.

చందాలు ఏ ఋణమునకుగాని, ఋణములకుగాని ఋణమొత్తములకు మించి వచ్చినచో చందాదారులకు అలాటుమెంటు దామాయిషాగా ఇవ్వబడును.

మ॰రా:— ఋణమొత్తమును మించి చందాలు వచ్చు సందర్భమున రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా, బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ ఆఫీసులవద్ద దరఖాస్తుచేసిన చందాదార్లకు వారి క్యాష్ రిఫండ్లను ఇదేచిరునామాగాని ఇంతకు తక్కువ విలువకుగాని జారీచేయబడి పూర్తిగా చందా నేయబడకుండిన ఇతర ఋణములకు ట్రాన్స్ఫరు చేసుకొనవలసిన అవకాశ మివ్వబడును. అయితే ఇందుకుగాను వారు ఋణదరఖాస్తులతో నే ఈ స్పెషల్ ఆప్షన్ ఫారమును కూడా పూర్తిచేసి ఇవ్వవలెను. ఈ స్పెషల్ దరఖాస్తుఫారములు పైన తెల్పిన రిజర్వుబ్యాంకు ఆఫ్ యిండియా ఆఫీసులలో దొరకును.

నోటిఫికేషనుల కాపీలును, అప్లికేషనుఫారముయొక్క కాపీలును రాష్ట్రీయప్రభుత్వము(ల) యొక్క ఆర్థికస్థితిని తెల్పు ప్రభుత్వ ప్రకటనతో సహా ఏ రిసీవింగు ఆఫీసునందయినను దొరకును.

NOTICE

INDIAN POSTS AND TELEGRAPHS Dept.

A COMPETITIVE EXAMINATION for recruitment to the services of telegraphists, clerks, sorters and telephone operators of the Indian Posts and Telegraphs Department in the Madras Presidency (including Indian States) will be held at various centres on Saturday the 27th November 1943.

2. Appicants must not be less than 19 years and not more than 21 years of age on the date of the examination, i.e., the date of birth should be between the 28th November 1922 and the 7th November 1924. In regard to Muslims, members of the other minority communities and scheduled classes (Depressed classes) the upper age limit is 22

3. The minimum general educational qualification required for admission to the examination is a pass in the Matriculation or equivalent examination. Candidates who are qualified for admission to the clerical services *under the Madras Government* will also be admitted.

4. Candidates for appointment as telegraphists and clerks in the *Office of the POSTMASTER-GENERAL*, Dead Letter Office Telegraph Offices, Telegraph Engineering Offices and the General Post Office Group, Madras, should be domiciled in the Madras Circle. For appointment as clerks in Post Offices, other than the General Post Office Group, there are six units of domicile, each unit comprising of several districts and also Indian States. The details of these domicile Units *and the district or districts of* States which are included in each unit will be furnished along with the application form. Candidates for appointment as Telephone Operators, R. M. S Sorters and Clerks should be domiciled in the Revenue district or districts or the Indian State or States in which the recruiting Unit is located. Anglo-Indian candidates are exempted from the domicile condition and are eligible for appointment throughout India irrespective of the place of their domicile. Sons, daughters and dependants of permanent departmental employees are also exempted from this condition for apppointment in the particular unit where the employee is serving or last served.

5. No exemption from the conditions prescribed in paras 2 to 4 is admissible, in any circumstances.

6. Some vacancies are reserved for the Minority Communities as approximateiy particularised below:—

In the cadre of Telegraphists.	Anglo-Indians and Domiciled Europeans (18) Muslims (3) Other Minority Communities including Indian Christians (1)
In Other Cadres.	Muslims (42) Other Minority Communities (including Anglo-Indians, Domiciled Europeans and Indian Christians) (27)

7. All the vacancies announced are temporary for the duration of the War and the claims of the selected officials for permanent appointment in the department will be considered after the War along with candidates with War Service.

8. Other particulars and printed forms of application and the Recruitment Rules will be forwarded on receipt of a fee of Re. 1/- which should be sent by a crossed Indian Postal Order payable to the Postmaster-General, Madras from the Mount Road Post Office. Applications in the prescribed form only will be considered and they must be received in the office of the undersigned by the 8th October 1943 at the latest. Applications received after that date will be ignored.

9. Applicants should superscribe covers containing their application with the word "Application for Appointment."

10. Applications should be addressed to the POSTMASTER-GENERAL, Madras.

POSTMASTER = GENERAL, MADRAS.

గంటలపంచాంగం

స్వభాను నం॥ భాద్రపద శు॥ దశమి 1943 సం॥ సెప్టెంబరు 9 గురువారం

సు॥ ద రా 10-12 పూపా తె5-8 వర్జ్య మ 3-35 ల 5-5 కు.

శు॥ ఏకాదశి సెప్టెంబరు 10 శుక్రవారం

సు॥ ఏ రా 7-53 ఉపా రా 3-31 వర్జ్య ఉ 12-36 ల 2-6 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ భాద్రపద శు॥ నవమి బుధవారము

చేతికాగితపు ఫ్యాక్టరీలు

ప్రభుత్వమువారి రాష్ట్రమున ప్రస్తుతము నాల్గు ప్రాంతములలో చేతి కాగితమును తయారు చేయు పరిశ్రమల నెలకొల్పుటకు నిశ్చయించుకొనిరనియు, మదరాసు బెజవాడలం దిని కొలదికాలములోనే నెలకొల్పబడు నని యు బెజవాడనుండి మా విలేఖరిపంపిన వైదిక వేర్గొకచో ప్రకటింపబడెను. ఇంతవరకు దెలిసిన వివరముల ప్రకారము దీనికి ప్రభుత్వమువారే పెట్టుబడి చేసి, విక్రయమునకు కాగితమును తయారుచేయించుటయె గాక, ఇతరులు ఇట్టి పరిశ్రమల నెలపెట్టుచో సలహాల నొసగి తోడ్పడెదరు.

సంగ్రామ మారంభమైనదాదిగా నాల్గు వత్సరముల నుండి, ప్రజలు కాగితపు కాటకమునకు గురియై అవస్థలు పడుచుండ, ఇట్టికైన అధికారవర్గము నష్టి సంకల్పము గల్గినందులకు వారి నభినందింపవలసియున్నది. వార్తాపత్రికల కుపయోగించు కాగితము తప్ప, వ్రాతకుగాని, ముద్రణకుగాని ఉపయోగించు మేలురకముల కాగితముల తయారు చేసుకొనుట కవసరము ముడిపదార్థము లన్నియు నీ దేశమున గలవు. అయినను, సంగ్రామారంభమున కీ దేశము నందలి యంత్రాలయములు 60 వేల టన్నుల కాగితముకంటె ఎక్కువ తయారుచేయుట లేదు. ఇది చాలక, సుమారు రు 4 కోట్ల విలువ గల 150 వేల టన్నుల కాగితమును, కాగితపు అట్టలను ప్రజలు దిగుమతి చేసుకొనుచుండిరి. దేశమునందలి యంత్రాలయములలో కొన్ని, కాగితమును తయారుచేయుట కవసరమగు "గుజ్జు"ను గూడ పాశ్చాత్య దేశములనుండి దిగుమతి చేయుచుండెడివి. సంగ్రామారంభమున జర్మనీ, ఐరోపా దేశముల నాక్రమించి సముద్రమార్గములలో జలాంతర్గాముల పోరాటమును ప్రారంభించినప్పటి నుండియు దిగుమతులు తగ్గి, ప్రభుత్వమును ప్రజలును గూడ, దేశమునందలి స్వల్పమగు ఉత్పత్తిపైననే ఆధారపడవలసి వచ్చెను. అయినను, కొత్తగ కాగితపు యంత్రాలయముల నధికమొనర్చుటకుగాని, "గుజ్జు"ఉత్పత్తి ప్రోత్సహించుటకుగాని, ప్రభుత్వమువారెట్టి ప్రయత్నములను గావించియుండలేదు.

పెద్ద యంత్రాలయముల నెలకొల్పుట కవసరమగు యంత్రసామగ్రి లభించుట కష్టమని అధికారులనవచ్చును. కాని, చేతితో కాగితమును తయారు చేయించు పద్ధతుల ప్రోత్సహించుటకట్టి యాక్షేపణ యుండదు. ఈ దేశమున పలుప్రాంతములలో, ప్రాచీన పద్ధతులలో కాగితము తయారగుచున్నది. వీనిలో కొన్ని నూరు వత్సరములవర కైనను చెడకుండ నిలచియుండు నని అధికారులే ఇటీవల వెల్లడించిరి. పాశ్చాత్యదేశములలో శాంతిసమయములం దగు యుద్ధ, విలువగల మేలురకముల కాగితములలో చాలభాగము చిన్న చిన్నయంత్రముల సహాయముతో చేతితోనే తయారు చేయబడుచున్నవి. కనుక అట్టి పరిశ్రమల ఏ దేశమున గూడ నెలకొల్పిన యెడల సంగ్రామము ముగిసిన పిమ్మట నీ పరిశ్రమల గతి ఏమగునను భయ మక్కరలేదు. మేలురకములనే గాక, ప్రజలు విశేషముగ నుపయోగించు సామాన్యరకముల కాగితముల గూడ, ఇటీవల నీ రాష్ట్రమున కొందరు చేతితో తయారు చేయుచున్నారు. వానికిని యంత్రాలయములలో తయారగుచున్న కాగితమునకును భేదమత్యల్పము. ఇట్టి కృషిని ప్రోత్సహించిన యెడల, కొలది కాలములోనే, ప్రజలకు కావలసిన కాగితమునందత్యధికభాగము నీ గృహపరిశ్రమలే ఉత్పత్తిచేయగలవు. ఇందు కవసరమగు యంత్రసామగ్రి గూడ స్వల్పము. దాని నీదేశమున తయారు చేయించుకొనుట కష్టముగాదు. ఒక్క కాగితము కొరకేగాక తుతుకరకముల అట్టలకొరకుగూడ ప్రస్తుత మీ దేశము విదేశములపై నాధారపడవలసి వచ్చుట శోచనీయము. వీనికి గావలసిన గడ్డి మొదలగునవి ఈ దేశమున సమృద్ధిగ లభించును. వీనిని తయారు చేయుట కెక్కువ పెట్టుబడిగాని, కష్టమగు యంత్రసామగ్రిగాని అక్కరలేదు. అయినను వీని నీ దేశమున గృహపరిశ్రమలలో తయారు చేయించుకొను ప్రయత్నము గనుపింపదు.

బెజవాడ, మదరాసు మొదలగు ప్రాంతములలో ప్రభుత్వము వారిపుడు నెలకొల్పనున్న "ఫాక్టరీలు" కాగితపు కరవును తగ్గించుటయె గాక ఈ రాష్ట్రమున చేతిపరిశ్రమల కెంతయు ప్రోత్సాహ మొసగునటకు సందియము లేదు. మంచిరకపు కాగితముల చేతితో నెంతవరకు తయారు చేయవచ్చునో, ప్రజలకు గాని, పరిశ్రామికులకు గాని యింకను తెలియదు. అందు చే తమంతగ ప్రజలీ పరిశ్రమకు పూనుకొనుటకును పెట్టుబడి చేయుటకును జంకుట సహజము. ప్రభుత్వమువారే ఇట్టి ఫ్యాక్టరీని నెలకొల్పి జయప్రదముగ నిర్వహించినచో, ప్రజలకు ధైర్యము గల్గి, స్వయముగనే ఇట్టి పరిశ్రమల నసంఖ్యాకములుగ నెలకొల్పుకొనెదరు. దానితో, కాగితము, అట్టలు మొదలగువాని విషయమున దేశము చాలవరకు స్వయంసమృద్ధమగుటయే గాక వేలకొలది ప్రజలకు జీవనాధారము లేర్పడును.

డిటి న్యూలకు ఇంటర్వ్యూలు

నెలకోసారి చూడవచ్చు

మదరాసు, సెప్టెంబరు 8:—

శాసనోల్లంఘనం సందర్భమున నిర్బంధింపబడిన రాజకీయఖైదీల విషయమున నియమములను మదరాసు ప్రభుత్వంవారు యిందుక ఏడలించిరి. 1942 ఆగస్టు శాసనోల్లంఘనం ఉద్యమసందర్భమున నిర్బంధింపబడిన సెక్యూరిటీ ఖైదీలందరికి యీనియమము, వారికుటుంబంవారితో నెలకో ఇంటర్వ్యూయిచ్చుటకు నిశ్చయించిరి. వారు కుటుంబవ్యవహారాలు స్వంత విషయాలు మాత్రమే మాట్లాడుకోవాలి. సెక్యూరిటీ ఖైదీ ఎవరయిన తన నిర్బంధము గూర్చి కేసుచేయదలచుకొన్నచో కేసు దాఖలు చేయుటకు పూర్వము తన వకీలుని ఒక్కసారి చూచుటకు అనుమతించబడును. అన్ని ప్రభుత్వమువారు ప్రకటించిరి.

జిన్నాగారిని 'చంపయత్నించిన' నేరము

బొంబాయి మేజిస్ట్రేటుకోర్టులో విచారణ

బొంబాయి, సెప్టెంబరు 7:—

జిన్నాను కత్తితో పొడిచియ్యటానికి ప్రయత్నించినాడన్న ముద్దాయి మహమ్మదు సాదికి అనే రఫీక్ సబిర్ మజంగని విచారణ ఇవాళ బొంబాయి చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు కోర్టులో ప్రారంభమైంది. భారతప్రతిష్టంభనను తొలగించటానికి గాంధీజీని జిన్నా చూడవలెనని ఖాక్సారు సంస్థ సభ్యులు పంపిన తంతివార్తలు, అల్లామూడకి పోతే మర్యాద దక్కదని భయపెడుతూ వ్రాసిన ఉత్తరాలు, 25 వ తేదీ సంఘటన ఫలితంగా చిరిగి, రక్తపు మన్నులైన జిన్నాగారిబోటు కోర్టులో ఎగ్జిబిట్లుగ దాఖలు చేశారు.

పోలీసు ప్రాసిక్యూటరు జూలై 25 వ తేదీన జరిగిన సంఘటనల వివరాలను తెలిపిన మీదట జిన్నా, ఆయన కార్యదర్శి సయ్యదు యామూబ్ గార్ల సాక్ష్యాన్ని కోర్టువారు రికార్డు చేసుకున్నారు. ముద్దాయి క్రాసుపరీక్ష సెషన్సు ట్రయలుకు రిజర్వు చేసుకున్నాడు.

ప్రాసిక్యూటరు కథనము

పోలీసు ప్రాసిక్యూటరు కోర్టువారికి సదరు కేసునునరించి ఇట్లా చెప్పాడు:— ముద్దాయి ఖాక్సారు సంస్థకోసముఒకప్పుడు ప్రాణార్పించటానికి గూడా ప్రతిజ్ఞ నైకొన్నవాడు. ఆ సంస్థకు అధినాయకుడైన అల్లామామ్రుకీ భారతప్రతిష్టంభనను అంతమొందించటానికి జిన్నాగారు గాంధీజీని చూడవలెనని విన్నవిస్తూ, ఖాక్సారులంతా ఈ విషయమై జిన్నాకు తంతివార్తలను ఉత్తరాలను పంపి పెద్ద సంరంభం చెయ్యాలన్నాడు. ముందు జూలై 15 దాకా గడువు పెట్టి, దానిని 25 వ దాకా పొడిగించాడు. 10 వ తేదీన ముద్దాయి లాహోరునుంచి బొంబయివచ్చి ముజఫర్ ఖానాలో బసచేశాడు. తనపేరు నూర్ మహమ్మద్ ఆలీఖాయ్ అనీ తన చిన్న తమ్ముడు తప్పిపోవటంవల్ల వెతికటానికి వచ్చానని చెప్పాడు. పదిరోజులు పోయాక బెండిబజారులో ఉన్న ఖాక్సారుసంస్థలో కుకాం మార్చాడు. జులై 25వ తేదీన మంచి వాడిగల కత్తినితెచ్చి దానికి మరింత పదును పెట్టించాడు. తరువాత జిన్నాగారింటికివెళ్లి ఆయన్ను చూడాలని చెప్పి కార్యదర్శితో చెబుతూండగా ఆయన ఆగదిలోకి వచ్చేప్పటికి వదడమీద పిడికిలితో పొడిచి, గొంతుకపై కత్తితో పొడిచాడు. జిన్నాగారి పోటును తప్పించుకోవటంలో స్వల్పంగా గాయాలు తగిలినయ్. ఆసంఘటన అయ్యాక అరెస్టు జరిగింది. అప్పుడు ముద్దాయివైఖరి చిత్రంగా కనిపించింది. ఉద్రిక్తంగా ఉన్నాడు. పోలీసుసర్జనకు చూపిస్తే అతనికి సుస్త్రీ ఏమీలేదుగాని కొంచెం బుద్ధి చలించిందన్నాడు. వెంటనే ఖాక్సారు కార్యాలయం శోధించగా మత్రుకీకారిచ్చిన విన్నపత్రములు కనిపించినయ్. ఈ దౌర్జన్యవర్యను అతడు వ్యక్తిగతంగా చేశాడో ఎవరి మద్దత్తు అయినా ఇవతక ఉందో చెప్పలేము. జిన్నాగారికి తగిలిన గాయాలు స్వల్పమైనా, జిన్నాగారిని హత్య చెయ్యాలనే యత్నం మీద వచ్చాడు. సాహసించాడు.

జిన్నాగారి సాక్ష్యం

జిన్నాగారు తమసాక్ష్యంలో ఇట్లా చెప్పారు:—

నాకు తీరిగ్గా ఉంటే యెవరైనా వస్తే నేను మాట్లాడుతూ ఉంటాను. ఈ మధ్య ఖాక్సారులు కొంత బెదిరిస్తూ ఉత్తరాలు వ్రాస్తూ ఉంటటంవల్ల కొంచెం జాగ్రత్తగానే ఉంటూవచ్చాను. నాకుముందు రాయకుండా ఎవరైనా నన్ను చూడవలసుకుంటె నా కార్యదర్శిని ముందుచూడవలసిందిగ చెప్పమని కాపలావాడికి డ్రయివరికి చెప్పాను. అల్లామాగారు విడుదలచేసిన విన్నపం ప్రతి జూలై మొదటివారంలోనో రెండోవారంలోనో నేను చూశాను. నేను బొంబాయి, సింధు రాష్ట్రాల్లోనూ బెలుచిస్థాన్లోనూ సంచారం చేస్తూండగా రోజూ తంతివార్తలు ఉత్తరాలు వస్తూండేవి. జులై 15 వ తేదీ లోపున గాంధీజీని నేను చూడాలని వాటి సారాంశం. జులై 25 వ తేదీన నేనేదో యింట్లో చాలా అవసరమైన విషయమై ఆలోచిస్తున్నాను. ఆ సందర్భములో ఒక ఫోయిలు తెచ్చుకుందామని నాకార్యదర్శి గదిలోకి వెళ్లాను. అక్కడ ముద్దాయి బల్లదగ్గర ఏదో వ్రాస్తున్నాడు. అతనెవరో నన్నుచూడటానికి వచ్చాడన్నారు. అతను అడిగవలసినదేదో నన్నుంచు కాగితంమీద వ్రాస్తే మర్యాదో, ఆమరుసాడో నన్ను చూడవచ్చునని ఇప్పుడు తీరికలేదని అతనికి చెప్పాను. ఇంతలోనే అతడులేచి నాఎదమ దవడమీద పిడికిలితో గుద్దాడు. నేను కొంచెం వెనక్కి తగ్గాను. రెండోవేళ్తో కత్తితీసి మెడమీద పొడవబోతున్నాడు. ఆతని మణికట్టు పట్టుకొని పోటు తప్పించుకున్నాను. కొద్దిక్షణాలపాటు కొంత తిప్పలుపడ్డాం. ఇంతలోనూ బంట్రోతు, డ్రైవరు అంతా వచ్చి అతన్ని పట్టుకున్నారు. అప్పటికి నా గడ్డంపై స్వల్పంగా గాయాలు తగిలినయ్. నా కోటు కొంచెంగా చినిగింది. అంతలో నా గదిలోకి నేను వెళ్లాను. పోలీసులు వచ్చి కత్తి, బట్టలు తీసుకొని, వాటిమీద్ముద్రలన్నీ తీసుకున్నారు. ముద్దాయిని అదిదరకు నే నెరగను.

పోలీసులు వచ్చేలోపున తను తలుచుకొన్న మహాత్కార్యం విఫలమై పోవటం తన నురదృష్టమని ముద్దాయి వాపోయాడు. నేను మత్రుకీవిన్నపాన్నుపరించి గాంధీజీని చూడకపోవటంవల్లనే తానీ కార్యానికి పూనుకున్నాననీ, నేను స్వరాజ్యానికి అడ్డుగా ఉన్నాననీ, బ్రిటిషువాళ్ల చేతుల్లో కీలుబొమ్మనైపోయాననీ అతడన్నాడు. నన్ను పొడవటానికి అతనెవరో నిర్దేశించారని నాకు కొందరు చెప్పారు. అందువల్లనే అతనాధోరణిలో మాట్లాడియుండాలి.

జిన్నాకార్యదర్శి సాక్ష్యం

జిన్నాగారు చెప్పినదంతా కార్యదర్శి నిజమని చెబుతూ "నేను ఈ మహాత్కార్యంలో విఫలుడయ్యాను. నాచేతిలోంచి తప్పించుకుపోయాడ" అని ముద్దాయి అరిచాడన్నారు.

కేసు తిరిగి రేపటికి కోర్టువారు వాయిదా వేశారు. తన తరపు తానువాదించుకోవటానికి లాయర్లకు ఇచ్చినట్లు తనకు సౌకర్యం ఇప్పించవలసిందిగ కోర్టువారిని ముద్దాయి అడగ్గా కోర్టువారు నిరాకరిస్తూ ఆదరి ఖైదీలలాగానే చూస్తామన్నారు.

జర్మనీపై నిరంతర విమానదాడులు

మ్యూనిక్‌పై బాంబులు

లండను, సెప్టెంబరు 7:—

ఆర్. ఏ. ఎఫ్. లాంబర్లు నిన్నరాత్రి జర్మనీమీదికి దాడిచేశాయని అధికారప్రకటన దబుపుచున్నది.

మ్యూనిక్‌మీద నిన్నరాత్రి బాంబులు పడినట్లు జర్మను వార్తాసంఘం జెలిపెను.

నిన్నరాత్రి మ్యూనిక్‌మీద జరిగినదాడి కడుదారుణముగా నుండెను. రెండుగంటలసేపు మిత్రవిమానాలు ఛానెలును ఎడతెగక దాటుతూ 48 గంటలసేపు నిరంతరముగా జర్మనీమీద దాడిసలిపినవి. మ్యూనిక్ నగరంనుండి అయిదుముఖ్యమైన రైల్వేమార్గాలు నున్నవి. ఒకరైలు మార్గం బ్రెన్నరుకనుమ గుండా ఇటలీకి పోవుచున్నది. జర్మనులకు ముఖ్యమైన స్థావరము. అనేక యుద్ధసామగ్రి ఫాక్టరీలచ్చటకలవు. 7½ లక్షల జనాభా కలిగియున్నది.

అమెరికను విమానాలు ఫ్రాన్సు బెల్జియములలోని లక్ష్యాలపై దెబ్బతీసెను.

ఫ్రాన్సుమీద పోరాటవిమానాలు బాంబులుపడవేసి రెండు శత్రువిమానాలను నాశనమొనర్చెను. 16 విమానాలు తప్పిపోయెను.

అరువు కవుబు సప్లయిలు పంపకము

అర్జెంటైనాకు అమెరికా సంయుక్త రాష్ట్రముల జవాబు

వాషింగ్టను, సెప్టెంబరు 7:—

దక్షిణ అమెరికాలో రాజ్యమగు అర్జెంటైనా తనకుకూడా అరువు కవుబులు పద్ధతిపై సప్లయిలు పంపవలసినదని అమెరికా సంయుక్తరాష్ట్రములనుకోరెను. తాను ఆక్సిసు దేశములనిన అయిష్టతను వెల్లడిచేసెను. ఈ సంగతులుగల ఉత్తరమును అర్జెంటైనా విదేశాంగమంత్రియగు స్టార్మీగారు వ్రాయగా అమెరికా సంయుక్త రాష్ట్రముల విదేశాంగమంత్రియగు హల్ గారిట్లు స్పష్టముగా జవాబుచెప్పిరి. "ప్రస్తుత పరిస్థితులను బట్టియాడగా, మిత్రమండలి ఉద్దేశించు మూతన ప్రపంచ వ్యవస్థలో శాంతి భద్రతలను కాపాడుటకుగాను అర్జెంటైనా తనసేవలను ఉపయోగించునని మా ప్రభుత్వమునకు తోచుటలేదు. కనుక అరువు కవుబు పద్ధతిపై సహాయము చేయుటకు మా ప్రభుత్వం ఒప్పుకొనుటలేదు.

అమెరికాలో ఒకేనాడు 2 రైలుప్రమాదాలు

సుమారు 150 మంది చనిపోయిరి

ఫిలడెల్ఫియా, సెప్టెంబరు 6:—

కాంగ్రెగేషనల్ ఎక్స్‌ప్రెసుబండి న్యూయార్కుకు వెళ్లుచుండగా మరొక గూడ్సుబండితో నిన్నరాత్రి ఢీకొన్న ప్రమాదములో అనేకమంది చనిపోయినట్లును పలువురు గాయపడ్డట్లును తెలుస్తున్నది. సుమారు 150 మంది చనిపోయిరనియు 90 మంది గాయపడిరనియు వార్తఅందినది.

శవాలు 70 వరకు బయటపడెను. 150 మంది గాయాలతో ఆసుపత్రులందున్నారు.

వైమీయ గ్రంథకర్త లిన్ యుటాంగ్ గారి తనభార్య ముగ్గురు పిల్లలతో ఎట్టిగాయాలు లేక తప్పుకొనిరి.

20 వ సెంచురీ రైలయిన న్యూయార్కు నగరమునుండి వస్తూయుండగా ధ్వంసమయ్యెను. ఇంజనుపేలి బద్దలైనది. ఇంజను పనివారు ముగ్గురు చనిపోయిరి. 15 రైలు పెట్టెలు లైనుతప్పి పడిపోయెను. 7 సరికి గాయాలుకలిగెను.

కార్మికజన ఆర్థికాభ్యుదయము

ఢిల్లీలో కార్మిక మహాసభా నిర్ణయములు

ఢిల్లీ, సెప్టెంబరు 7:—

ఢిల్లీలో సమావేశమైన కార్మికమహాసభ సమావేశము నేడు సమాప్తమైనది. ఈ సభకు భారతదేశములోని వివిధ రాష్ట్ర ప్రభుత్వములనుండియు, సంస్థానముల ప్రభుత్వముల తరపునను, కేంద్ర ప్రభుత్వము తరపునను, కార్మిక సంఘముల తరపునను, యజమానుల సంఘముల తరపునను 38 మంది ప్రతినిధులు హాజరైరి.

ఇండియా ప్రభుత్వపు కార్మిక శాఖా సభ్యుడైన డా॥ బి. ఆర్. అంబేద్కరుగారి సభాధ్యక్షతన వహించిరి.

దేశములోని కార్మికుల జీతనముల గూర్చియు వారి ఆర్జనలనుగూర్చియు దరియాపు చేసి సరియైన లెక్క వివరములను సేకరించుటకొరకై కొంత ఉద్యోగీయ సిబ్బందిని ఏర్పాటు చేయవలెననియు, ఆ విధంగా సేకరించిన లెక్క వివరములను ఆధారముగ గ్రహించి కార్మికులకు స్థిరమైన ఆర్థికాధారములను వారి జీవితభద్రతకై ఏర్పాటుచేయబడై కొన్ని వ్యవహారపద్ధతులను నిర్ణయించవలెనని యు ఒక తీర్మానము సభలో చేయబడెను

కరువు బత్తెములను, నిర్ణయించేసూత్రమును గూర్చియు, బోనసులను గూర్చియు, వ్యాపారలాభములలో కార్మికులకు వాటానిచ్చుటను గూర్చియు సభలో చర్చింపబడెను.

సరకులధరలను ఆధారంగ గైకొని కరువు బత్తెములను ఏ పద్ధతిగా ఇవ్వవలెనో నిర్ణయించుటకొరకు కమిటీని ఏర్పాటు చేయడం యుక్తమనిసభలో నిర్ణయింపబడెను కమిటీని ఏర్పాటు చేయవలెననియే అధిక సంఖ్యాకులు అభిప్రాయపడినందున ఆ ప్రకారంగానే నిర్ణయింపబడెను.

బొంబాయి రాష్ట్రములోనిబంధించిన కార్మిక తగాదా పరిష్కారచట్టములో పవరులు ననుసరించి పెద్దపెద్ద పారిశ్రామిక సంస్థలలో కార్మిక వ్యవహారాలు ఏ విధంగా జరుగుచుండవలెనో నిర్ణయించెడి స్థిరనిబంధనలను కొన్నింటిని ఏర్పాటు చేయవలెనని సభలో చాలామంది అభిప్రాయపడిరి. ఇట్టి స్థిరనిబంధనలు శాసనాధికారంతో వర్తింపవలెనని సూచింపబడెను.

జీలబొన్ల సప్లయి తక్కువగుటవల్లను, లేదా ముడిపదార్థముల సప్లయి తక్కువగుటవల్లను, లేదా, ఫ్యాక్టరీలలో పరకును ఉత్పత్తిచేసే విధానములో మార్పు చేయబడుటవల్లను కొంతమంది పనివాండ్లు తగ్గింపబడుటవల్ల అనివార్యంగా నిరుద్యోగులైన వారివిషయములో ఏమిచేయవలెనో అనివయమై సభకు వచ్చిన ప్రతినిధుల అభిప్రాయములు గైకొనబడెను. శాసనసభలలోను స్థానిక సంస్థలలోను, కమిటీలలో కార్మికుల కెక్కువ ప్రాతినిధ్యము నొసంగు విషయములోకూడ సభాప్రతినిధుల అభిప్రాయములు గైకొనబడెను.

ప్రత్యేకసంధికై ఇటలీప్రజల ఆతురత

బడోగ్లియో ప్రభుత్వముపట్ల ప్రతికూలత

జ్యూరికు, సెప్టెంబరు 7:—

ఇటలీప్రజల పత్రికలు యుద్ధ విమరణమయి ఎక్కువగా ఉదాసీనతను జూపుచున్నారు. ప్రత్యేక సంధికై ఆతురత ప్రదర్శిస్తున్నారు. శాంతి నెలకొల్పవలెనియు, బడోగ్లియో ప్రభుత్వంపట్ల ప్రతికూలత తెలిపే ప్రదర్శనాలు ఇటలీ ముఖ్యనగరాలలో యింకా జరుగుచునే యున్నవి యుద్ధవార్తలపట్ల ప్రజలకు ఉత్సాహంలేదు శత్రువును ప్రతిఘటించాలనే పత్రికలలో ఉద్బోధ వాక్యాలేమియును ప్రకటింపబడుట లేదు ఉత్తర ఇటలీలో జర్మను లేర్పరుచుకొనియున్న బలమైన రక్షణల ప్రదేశములో ప్రతిఘటన యుండినూ తతిమ భాగము ప్రత్యేక సంధిచేసుకోవచ్చునని ప్రజలెక్కువగా నమ్ముచున్నారు.

యూరోపులో మిత్రసేనల సర్వసేనాని

ఇంగ్లాండునుంచి దండయాత్ర

వాషింగటను, సెప్టెంబరు 6:—

యూనినింగుస్టారు అను పత్రికనేడు ఇట్లు వ్రాసెను:—

ఇంగ్లాండునుంచి యూరోపుఖండం మీదకు దండయాత్ర సాగింపబడునప్పుడు మిత్రసేనల కన్నింటికిని సర్వసేనాధిపత్యమును జనరలు జార్జి మార్షలుగారు వహించెదరని పెద్ద అధికార ప్రముఖులద్వారా తెలియుచున్నది. అమెరికాసంయుక్తరాష్ట్రముల సైనికవ్యవహారశాఖకు ప్రస్తుతం జనరలు మార్షలుగారు అధిపతిగా నున్నారు.

క్షామనిధి

ఆంధ్రపత్రికా కార్యాలయానికి వచ్చిన విరాళాల వివరం

మద్రాసు, సెప్టెంబరు 7:—

నేడు అందిన మొత్తములు

వల్లపల్లి యస్. ఆర్. హైస్కూలుఉపాధ్యాయసంఘం కార్యదర్శి ద్వారా	రు. 5-0-0
హైదరాబాదునుండి శ్రీ కలవకొలను వెంకటరామయ్యగారు	5-0-0
చోడవరం బోర్డు హైస్కూల్ ఎలిమెంటరీ బాలురపాఠశాల విద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ ఆర్. రామరాజు ద్వారా	రు. 4-0-0
తిమ్మనచర్ల ఆర్యవైశ్య యువజన సంఘంవారి వసూళ్లు	రు. 35-0-0
పోగడి వసూలైన మొత్తం	రు. 8,179-1-3
వెరసి	రు. 8,228-1-3

మూడో ప్రపంచమహాయుద్ధంజరగరాదు

బెవిన్‌గారి ప్రసంగం

లండను, సెప్టెంబరు 7:—

కార్మిక మంత్రి బెవిన్ గారు లండనుకు దక్షిణదేవునందు ట్రేడు యూనియను కాంగ్రెసులో మాట్లాడుతూ యిట్లు చెప్పిరి. మూడో ప్రపంచ మహాయుద్ధమును ప్రారంభించుటకు మళ్లీ అవకాశము యుండగలదనే భ్రాంతిని జర్మనులు పీడవలెను. భయపడవలెనో జర్మను లెంతప్రయత్నించినా మూడట్టి అవకాశ మెన్నటికీ లేకుండు నట్లు చేయుటకే మిత్రమండలి పూనుకొనియె చెప్పిరి. యుద్ధం జరుగనట్లు చేయుట ముఖ్యసమస్య కాదనియు, మంచి రాలవాళ్లను రక్షించడమే ప్రధానకార్యమనియు బెవిన్ గారుపల్కిరి.

లేకు 20 మైళ్లలోగా మిత్రసేనలు

ఆకాశపత్రయోధుల పురోగమనం

లండను, సెప్టెంబరు 8:—

వైయతి పసిఫిక మిత్రకార్యాలయ ప్రకటన యిట్లు తెలుపుచున్నది.

అమెరికను ఆకాశపత్రయోధులు లేకు 20 మైళ్ల సమీపమునకు వెళ్లియున్నవి.

ఆదివారంనాడు మరల నదియొక్క యొడ్డులో అమెరికను ఆకాశపత్రయోధులు కనుపడుటవల్ల లే, సాలమోనా ప్రాంతాలలో నుండే శత్రువైన్యాలు పూర్తిగా చుట్టముట్టబడినవని అనవలెను. ఆ ప్రాంతాలలోని శత్రుసేనలు తప్పించుకొని పోవుటకు యుంకిన తుదిమార్గముకూడా యిపుడు బంధింపబడినది.

కొంటుగ్రాండీ టాంజియరు చేరెను

లిస్బన్, సెప్టెంబరు 7:—

కొంటుడిసోగ్రాండీ గడ్డను కొరికియుగాని డామిరో గల్లీ అను మారుపేరుతో యీవారాంతమున టాంజియరు టాంజియరుకు వచ్చాడని రూఢిగా తెలుస్తున్నది. తను ఫ్రెంచిప్రముఖులతో మాటలు జరుపుకున్నట్లుమాత్రం నమ్మబడుచున్నది. కాని యితర వివరాలేమీ సెన్సారు వదలలేదు.

కావలెను

అన్నిరకాల చేతిపని లేసులకు పనికి వచ్చు "కోహినూర్" లేసు దారమునకు: నర్సాపురం, పాలకొల్లు, భీమవరం, రాజమండ్రి, కాకినాడ, రామచంద్రాపురం, అమలాపురం, రాజోలులందు మా ప్రతినిధులుగా పనిచేయుటకు గౌరవముగలవారి నుండి దరఖాస్తులు కావలెను. వివరములకు: ఎస్. జి. రాజు అండ్ సన్, నర్సాపురం.

నవయౌవనము

వృద్ధుడికి ఎ. పి. యాకుతి త్రేన్నయిదవదు. నపుంసకత్వమైన పుంసత్వము నిచ్చి, క్షీణించిన నరములకు పటుత్వము చేకూర్చి ఎల్లరకును ఆనందము కలుగజేయును.

వెల శీషా రు. 10/-

మదనమంజరీ ఫార్మసీ, 184 బ్రాడ్‌వే, మద్రాసు నెట్టారు:—సర్వజన ఫార్మసీ, ట్రిప్లికేన్. రాజమండ్రి:—తిక్కవరపు అండ్ కో. ఏలూరు:—రామారావు మెడికల్ స్టోర్సు.



మదరాసుప్రభుత్వపు కొత్త ఋణము

రూ 125 లక్షల ఋణపత్రాలు విక్రయింపబడును

మదరాసు, సెప్టెంబరు 8:—

మద్రాసు ప్రభుత్వమువారు రూ. 125 లక్షలు ఋణము చేయుటకు నిర్ణయించుకొనిరి. సెప్టెంబరు 14 వ తేదిన రిజర్వు బాంకు ఇంపీరియలు బాంకు కార్యాలయములందును జిల్లాలలోని ట్రెజరీలయందును ఋణపత్రములకై దరఖాస్తులు అంగీకరింపబడును. నూరు రూపాయలు ఋణపత్రము రు. 99½ కు విక్రయింపబడును. 13 సంవత్సరముల అనంతరం అనగా 1956 సంవత్సరం సెప్టెంబరు 14 వ తేదికి ఈ ఋణపత్రాలు పూర్తి మొత్తమునకు విడుదలచేయబడును. ఋణపత్రాలపై నూటికి 3 వడ్డీ ఇవ్వబడును.

రాష్ట్రంలో లాభదాయకమగు ప్రాజెక్టుల నిర్మాణమునకై 1937 సం॥ ఏప్రిలు 1 తేదీ పూర్వం ఇండియా ప్రభుత్వము వారి వద్దనుండి నూటికి 4½ వడ్డీపై తీసికొనిన ఋణములో కొంత భాగమును చెల్లించుటకై ఈ రూ 125 లక్షలు వినియోగింపబడును. దీనివల్ల మద్రాసుప్రభుత్వం చెల్లించు వడ్డీ నూటికి 1½ తగ్గును. ఈ మొత్తం ఋణమిచ్చుటకై ప్రత్యేకింపబడును.

అపూర్వశక్తి - పరీక్షించుడు!

ఈ అపూర్వమైన నొప్పిలో నుండుకొని మనుజులందరకు, పర్యటనోత్సవము అత్యావశ్యకము. ఖరీదు కలిగించు నొప్పు కూడా కూడ్చుకొనుటకు. ఒక్క వారమువరకు ఒక మందు రు. 10 అటుతర్వాత రు. 13. వెంటనే ఆర్డరు ఇవ్వండి. జాబులు ఇంగ్లీషులో వ్రాయుండి.

K. S. Pathi Medical Hall, Palani S. I.

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్లబట్ట, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి నిశ్చయ సిందూరము నుంచి బలమును కలుగజేయును

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, నీలూరు.

మలోలినా

మలేరియా, కాలజ్వరాలు, అశ్వపిప్పడు వచ్చు పురాణజ్వరము, లివర్, స్ప్లీను ఉబ్బరము, కామెర్లు కడుపులకు దివ్యమైన ఔషధం. క్వినైన్ వలె దీనివల్ల దుష్ఫలములు కలగవు. జ్వరాన్ని, జ్వరలక్షణాలను త్వరలో పారగొట్టును. మలేరియా జ్వర పీడితులను గర్భిణి స్త్రీలు కూడ వాడవచ్చును.

RAYMANN LABORATORIES, Post Box No. 12210 Calcutta.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: లివరైట్సు కంపెనీ, (2) తణుకు, పశ్చిమగోదావరిజిల్లా.

సులభమార్గము దగ్గు, ఆయాసము నివారించుకొనుటకు

కాశ్మీర్ ఒకటే

అన్నిచోట్ల దొరకును.

క్షీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

ఆయుర్వేద నిలయము

అన్ని ఆయుర్వేద ఔషధములు దొరకును. అన్నివ్యాధులకు చికిత్సదయచేయును

బెజవాడ

కామాగ్నిరసాయనం

మూత్రముతో పోయే శుక్లమును నిలిపి పలుచబడిన వీర్యమును గట్టిపరచి రక్తశుద్ధి, కండపుష్టి, నరములబిగి, వీర్యవృద్ధి, రతిదారుఢ్యము కలిగించును. నీసా 1-కి రు 8/- రిజిస్ట్రీతో. టి. ఆర్. మెడికల్ హాల్, రామచంద్రపురం తూ॥గో॥

మదరాసునకు వంటచెరకు

గోదావరిమన్యంనుండి రవాణా

పంపకం సరిచూచుటకు క్రొత్త సిబ్బంది

మదరాసు, సెప్టెంబరు 8:—

మదరాసు నగరంలో వంటచెరకు యిబ్బంది తొలగించుటకు ప్రభుత్వంవారు గోదావరి మన్యం (ఏజన్సీ) నుండి కాలువల పైని, సముద్రంపైని దేశవాళి పడవలలో తప్పించుటకు ప్రభుత్వంవారు ఉద్దేశించిరి. ఈ యేర్పాటులను సరిజూచుటకై ఒక ప్రత్యేకోద్యోగిని నియమించిరి. తిరుచునాపల్లి పడుగాయి ఆడవులనుండి కూడ కొరికే పరకంతా మదరాసుకే తెప్పించ ఏర్పాటు చేయుచున్నారు.

ప్రస్తుతం మదరాసునకు దినానికి 10 లారీలు అడవికర్ర వస్తున్నది. సరాసరి సుమారు 200 టన్నులు. పెలకు సుమారు రూ 12000 టన్నుల సరకు వగైరానికి కావలసియున్నది. ఉన్న సరకులో కూడ చోకు వ్యాపారస్తుల వద్దనుండి హోలు యజమానులు కొందరు ధనికులు మొక్కువగ కాలవ ఒడ్డుమండే పట్టుకపోతున్నారు. కనుక, చిల్లరడిపోలకు సరకులేక ప్రజలకు యిక్కట్టు కలుగుచున్నదని అధికారుల అభిప్రాయ మయియున్నది. అట్టి పని జరుగకుండాను, చోకు వ్యాపారస్తులకు అనుదినం వచ్చేసరకు చిల్లర డిపోలకు సరిసమానంగా విక్రయించేటట్లు తగిలేచేయుటకై మదరాసు కలక్టరు కోరిన అధిక సిబ్బందిని ప్రభుత్వంవారు ఒసంగిరి. ఇందు ఒక తాసీల్దారు, 6 గురు రెవన్యూ ఇన్‌స్పెక్టరులు నియమింపబడిరి. దీని ఫలితం ఒకటి రెండు వారాలలో తెలియగలదని యిప్పుడున్న ఎద్దడి తొలగునని ఎంచబడుచున్నది. చిల్లరడిపోలలో ప్రతివారు కొనేకట్టెలకు ప్రభుత్వంవారు పరిమితి ఏర్పరుచ దలచుకొనేను ఇకముందు పంపకం కంట్రోలు ఒగ్గుచేయబడును. చవుకుకర్రయే అందరు కోరుచేకర్రలు లేవను చింతకలుగుచున్నదనియవుకు దుర్లభంకావున అడవికర్రకే ప్రజలు అలవాటుపడకలసి యుండును.

పాల కరువు

నగరంలోపాలకు కరువురచ్చుట పత్రికలందు, గడ్డితోడు మున్నగువాటి ధరపెరుగుటలవగాని మిలిటరీ గిరాకివలన నాదని అధికారశిఖామణులు తెలియుచున్నది. బొంబాయి రాష్ట్రంనుండి యిదివరకు పత్రికలందు దినమతి అసచుండేవి. ఇపుడా దినమతి నిలచిపోయింది. ప్రభుత్వంవారు బొంబాయి ప్రభుత్వానికివ్రాసి తిరిగి ఆ దినమతులు చేయించుటకును తెడు శింధుపంజాబు రాష్ట్రాలనుండి తెప్పించుటకును ఏర్పాటులు చేయుచున్నారు. ఈ యత్నాలు సఫలమైనాక తిరిగి సప్లయి బాగుండవలదు.

ఉద్యోగుల మార్పు

యస్. జి. అప్పారావునాయుడుగారు, పెలవు నుండి రాగానే దేవలపు మెంటుశాఖ అసిస్టెంటు కార్యదర్శిగ నియమింపబడిరి.

యం. సుందరశివరావుగారు, సహకార సంఘముల డిప్టి రిజిస్ట్రారుగారు 4 నెలలు పెలపొందగబడిరి.

క్రొత్త వసతిశాలలు

కేపు పాయంత్రం కాలేజులకు వైద్యశాలలో ఆంధ్రభాషాభిరంజనీ సంఘము కూడమన్యమున శ్రీ జలసూత్రం రుక్మిణీ జానకిశాస్త్రిగారు "నవ్యాంధ్ర సాహిత్యోద్యమములో ఆడుసుజాడలు" అను విషయమును గురించి ఉపన్యసింపగలరు.

(5-వ కాలం తరువాయి)

గాని ప్రజలకు సౌకర్యకరములుగా చేసుకొనుటకు వినియోగపడుటలేదు. వాపీ, కూప, తటాకములకు మరమ్మత్తు చేయకుండుటచేతను, ఒకదానితో యొకటి అనుబంధము తెగిపోవుటచేతను వివిధ ప్రాంతములలో పర్వతశ్రేణులపై కురిసిన వర్షము నీటిని చేరుటకు మార్గాలవరోధము లేర్పడుటచే రాయల చెరువులు నేడు నిర్థకములై, నిష్ఫలములై జలశూన్యములైనవి.

తిరువత్తూరులో కలరా

చెన్నపురి, సెప్టెంబరు 8:—

తిరువత్తూరులో కలరా యున్నందున అచట ఉత్సవానికి పోదలచిన వారందరు ముందుగ కలరా టీకాలు వేయించుకోవాలని కార్పొరేషను ఆరోగ్యశాఖాధికారి ప్రకటిస్తున్నారు. గత రెండు వారాలలో తిండిమూర్పేట ఆస్పత్రిలో 9 గురు కలరా రోగులు చేర్చుకొనబడిరి.

గంజాంజిల్లాలో క్షామం

332 మంది చనిపోయారు

కటకు, సెప్టెంబరు 7:—

వారానికొకసారి జరిగే విలేఖరుల సభ ఈవారాన కటకులో సెక్రటరేటు భవనంలో జరిగింది. ఆసభలో ఉత్కళ ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి యీలాగు చెప్పాడు. 1943 మేనెల 15 తేదీ మొదలు నేటి వరకు (7-9-43) దాదాపు 4 నెలలలో ఉత్కళంలోని గంజాం జిల్లాలో క్షామం వల్ల తిండిలేక 332 మంది చనిపోయారు పీరిలో బరంపురంతాలూకాలో 256 మందినీ, చత్రపూరుతాలూకాలో 76 మందినీ చనిపోయారు. వీరిలో కేవలం తిండిలేక చనిపోయినవారిసంఖ్య మిక్కిలి తక్కువగానేవుంది. పుష్టిని కలిగించే ఆహారపదార్థాలు దొరకకపోవడంవల్లనే వీరిలో మిక్కిలి హెచ్చుమంది చనిపోయారు. బంకవిరేచనాలు, అరకవిరేచనాలు మొదలైన అతీసారసంబంధమైన వ్యాధులవల్ల చాలామంది చనిపోయారు. ఈశ్రీరెండుతాలూకాలలోను బియ్యం కరువు యేర్పడ్డది. అందువల్ల వర్తకులు బియ్యంధరను విపరీతంగా హెచ్చుచేశారు. అంత హెచ్చుధర పెట్టుకొనడానికి ప్రజలలో మిక్కిలి హెచ్చుమందికి డబ్బు లేదు. 29-5-1943 వ తేదీ నుంచి ప్రభుత్వంవారు సహాయకార్యస్థానాలను యేర్పరిచారు వారు పేదలకున్ను వికలాంగులకున్ను బియ్యమును వుచితంగా యియ్యడానికి కూడా యేర్పాటుచేశారు. గంజాం జిల్లాకు మిక్కిలి చేయవగా వున్నకోరంపుట్టి జిల్లానుంచి ధాన్యమును గంజాంజిల్లాకు పంపడానికి యేర్పాటులను చేస్తున్నారు.

బాలసోరు జిల్లా

బాలసోరు జిల్లా కలక్టరు ప్రస్తుతం ఆ జిల్లాలో 30000 మందికి వుచితంగా దినబత్తెం యిప్పిస్తున్నాడు. ఇందు నిమిత్తం ప్రభుత్వంవారు 150000 రూపాయలను కలక్టరుకు వళపరిచారు. ఈ జిల్లాలో క్షామం పట్టిన ప్రాంతాలలో ప్రజలు యేర్పరచిన సహాయక సంఘం వారుకూడా ప్రజలకు వుచితంగా దినబత్తాలను యిస్తున్నారు. ఈ సంఘం వారికి ధాన్యాలను సమకూర్చడంలో కలక్టరు సర్వవిధాలా వీరికి సహాయం చేస్తున్నాడు. ఈ ప్రాంతంలో ప్రజలకు సహాయంచేసేందుకు నవమును సంపాదించేందుకు వక సహాయక సంఘమును యేర్పరిచారు.

పాట్నాలో క్షుధార్తులు

పాట్నా, సెప్టెంబరు 7:—

పాట్నానగరంలో తిండిలేకపోవడంవల్ల వ్యాధిగ్రస్తులైనవారిని ముగ్గురిని పాట్నా వైద్యకళాశాలకు చేరిన ఆసుపత్రిలో చేర్చారు.

వురోలాస్కి రచన (1-వ పేజి తరువాయి)

పనికి నిర్ణయింపబడిన సరతులు చాలా కట్టుబిట్టుగా వుండెను. ఆయన సందర్భోచితంగా స్వతంత్రించి ఏమన్నీ చేయుటకు వీలులేకయుండెను. (3) ఆయన సహచరులు సరియైనవారుకారు. ఆయన జయప్రదంగా తాను నెరవేర్చుకొని వస్తాడేమో అని భయపడిన సహచరులు ఆతురతపొంది భయపడుచుండిరి.

భారతదేశ వ్యవహారములను గూర్చి ఆలోచించునప్పుడు రెండు విషయములు అనివార్యంగా మనస్సుకు స్ఫురిస్తాయి.

"సోవియటురష్యాకు లోబడియుండిన ఇత జాతులవారు గత 25 సంవత్సరాలలో విద్యాజ్ఞానవికాసంలోగాని, ఆర్థికంగాగాని పొందిన అభివృద్ధికంటె గత 150 సంవత్సరాలలోను భారతీయులు పొందిన అభివృద్ధి చాలాతక్కువ. రెండోవిషయం ఏమిటంటే ఇతరోజాతులమెరికాతోనును, యూరోపియన్ రాజ్యాలతోను సైనికానుగుణమానహోదాతో వ్యవహరిస్తామంగాని, అధీన రాజ్యంగా వ్యవహరింపబడాలమని అనుచున్నారు. ఇటువంటి సందర్భంలో బ్రిటిషు ప్రభుత్వము మాత్రము యీ ధోరణిలో భారతదేశంతో వ్యవహరించుటకు వీలుగా తన తత్వమును మార్చుకొనలేకుండా ఉన్నది. ఇది చాలా విషాదకరము. క్రిప్సురాయబారము విఫలమైనదని వారు అంగీకరించుటలో ఉన్న అంతరార్థం ఇదే. భారతదేశములో పరిపూర్ణంగా సైనిక స్వరాజ్యమును ప్రతిష్ఠించుటకు బ్రిటిషు వారికి గుండె స్థైర్యము చాలలేదు. నేడు శత్రువును జయించుటకు అటువంటి స్థైర్య సాహసమే ముఖ్యంగా కావాలి. కాలపరిస్థితులే అటువంటి సాహసము అవసరమని ఘోషించుచున్నవి.

భారతదేశంలో భిన్న భిన్న తత్వాలు పక్షములు ఉన్నమాట నిజమే అని అంగీకరించినప్పటికీ, యిట్టి విభేదాలకు అతీతులై భారతీయులు వ్యవహరించేటట్లుగా బ్రిటిషు రాజకీయవేత్తలు తమ ప్రాబల్యమును వినియోగించి యుండవచ్చుననేమాట కూడా నిజమే. ఈ విభేదాలను కొండంతలుగా జేసి ప్రస్తావిస్తున్నారనేమాట కూడా నిజమే. నేడు ఆసియాఖండంలో ఒక పెద్ద విప్లవము ప్రారంభమైనది. ప్రపంచ సంచలనంలో అదియొక్క అంతర్భాగం. అట్టి ప్రపంచ సంచలనముయొక్క నిదర్శనమే యీ మహా సంగ్రామం.

అబ్దులు గఫూరుఖాను గారి శరీరస్థితి

సరిహద్దురాష్ట్రీయ ప్రభుత్వం వారి ప్రకటన

పెషావరు, సెప్టెంబరు 7:—

సరిహద్దురాష్ట్రీయ ప్రభుత్వంవారు ఈలాగు ఒక ప్రకటన చేశారు.

ఖాన అబ్దులు గఫూరుఖాను, ఖానుమహమదు యూసఫుగార్లను ప్రభుత్వంవారు అబ్బోటాబాదు చెరసాలలో వుంచారు వీరిద్దరున్ను ప్రబలమైన వ్యాధివల్ల బాధపడుచున్నారు. వీరికి నోటివెంట రక్తం కూడా పడుతూ వుంది, అని యిటీవలి కొన్ని పత్రికలలో వార్తలు వెలువడ్డాయి. ఇది కేవలం అసత్యమైనవే వీటికెట్టి ఆధారముకూడా లేదు. వీరిద్దరి ఆరోగ్యమున్ను మిక్కిలి సంతృప్తికరంగానేవుంది. అబ్బోటాబాదులోని వీరోన్నతి తనకు సరిపడలేదని గఫూరుఖానుగారు చెప్పుకొనుటకు వీలుకలదు. ఇందువల్ల తన కెట్టి బాధలున్నూ కలగడం లేదనిన్నీ తాను ఆరోగ్యమును దారుఢ్యమును కలిగియున్నానని నన్నీ వీరిద్దరు మళ్లీ చెప్పారు. మహమదు యూసఫుగారిని అరెస్టుచేసిన తేదీనుంచిన్నీ వారు తూకములో తగ్గిపోతూనే వున్నారు. వీరికి దంతసంబంధమైన వ్యాధి కూడా కలిగింది. దానికి సరియైన చికిత్స చేశారు. అది కుదిరింది. తగ్గిపోయిన తూకం మళ్లీ హెచ్చడానికి వీరికి అదనంగా పుష్టికరమైన ఆహారాలను యిస్తున్నారు.

భా. కాం. అక్షరాజ్యాలకు ప్రతికూలమే

రాజకీయనాయకులను వెంటనే వదలవలెను

సింధు ముస్లిలీగు కార్యదర్శి ప్రకటన

కరాచీ, సెప్టెంబరు 7:—

సింధురాష్ట్రీయ ముస్లింలీగు సహకార్యదర్శియున్ను సింధు అసెంబ్లీ సభ్యుడున్ను అయిన మహమదు అమీనుఖాను గారీలాను సింధు ప్రభుత్వమునకు వక విజ్ఞప్తిని చేసి పత్రికలకు పంపారు.

నేను కూడా ఎనిమిది నెలలపాటు చెరసాలలో వున్నాను గనుక ఆ చెరసాలలో వున్న సింధు కాంగ్రెసు నాయకులలో అందరి అభిప్రాయాలను నేను సరిగా తెలుసుకోగలిగాను. మేమందరమున్ను కలసి చెరసాలలో నిరాటంకంగా రాజకీయాలను సమీక్షించుచర్చిస్తూ వుండేవారము. ఆ చెరసాలలో వున్న కాంగ్రెసు నాయకులలో వక రిద్దరు తప్ప తక్కినవారందరున్ను నిశ్చారణగా అభివృద్ధి కరములైన అభిప్రాయాలనే కలిగివున్నారనిన్నీ వారందరున్ను ఫాసిస్టులకు పూర్తిగా ప్రతికూలురే అనిన్నీ నేననిశ్చారణగా చెప్పగలను. ప్రస్తుతపరిస్థితులలో కాంగ్రెసువారు అక్షరాజ్యాలవారికి యేకీభవించినా సరే అనుకూలంగావున్నారన్నదంతకేవలం అసత్యమే. ఇది పూర్తిగా బుద్ధిపూర్వకమైన రాజకీయ అసత్యాలోపణయే. గనక ఇప్పుడు సింధులో మంత్రులుగావున్నవారు సింధులో చెరసాలలో వున్న రాజకీయ ఖైదీలసందరినీకూడా వెంటనే వదలివేయవలెనని నేను మరీ మరీ కోరుతున్నాను. మంత్రివర్గంవారు తమంతట తాము యీలాగు చేయనియెడల రాజకీయ ఖైదీలందరినీ కూడా తక్షణమే వదలివేయవలెనని సింధురాష్ట్రంలోని ప్రజలందరున్ను కూడా యేకగ్రీవంగా కోరవలెను.

ఈజిప్టు రష్యాలమధ్య రాజ్యాంగ సంబంధాలు

కైరో, సెప్టెంబరు 7:—

ఈజిప్టు రష్యాదేశాల మధ్య మళ్లీ ఆగస్టు 26 నుండి రాజ్యాంగసంబంధాలు ప్రారంభమైనట్లు విదేశీయ మంత్రివర్గము ప్రకటించినది. ప్రధాన, విదేశాంగ మంత్రి నహాస్ పాషా గారికిని యం. మెయిసీస్కీ గారికిని తదనుగుణ్యముగా సంభాషణలు జరిగెను. ఉభయ దేశాలు పరస్పరముగా మంత్రులను నియమించుట త్వరలో జరగును.

ప్రొఫెసరు లాస్కీ గారు కార్మికపక్షం యొక్క కార్యవర్గములో చేరిన సభ్యులైలేనున్నారు. కాని కార్మికకార్యవర్గము నాయకత్వం వహింపగల్గినంత సామర్థ్యం కలదనే నమ్మకం వారికిలేదు. తన పార్టీ యొక్క సోషలిస్టు (సామ్యవాద) ధోరణి నామమాత్రమేగాని, అనుష్ఠానంలో లేదనిన్ని, తనపార్టీ "జంకుతూ బెదురుతూ స్వవిషయమేగాని ఇతరుల విషయ ప్రసక్తి లేకుండాభయపడుతూ వ్యవహరించేనిర్లిప్తసంఘంగాఉన్నదనిన్ని" లాస్కీగారు నిరసించిరి. ఈ బ్రిటిషు కార్మిక పక్షములోనే ఒక విధమైన ఆత్మ వికాసము వంటి నూతన పరిణామము కలగాలనిన్ని, యీ సంఘమును ప్రతిష్ఠించిన ప్రారంభ సంస్థాపకుల యుత్సాహాభినివేశములు యీ పార్టీవారికి తిరిగి కలుగవలెననిన్ని లాస్కీగారు వ్రాసిరి.

రాయలసీమ క్షామము

దైవలోపము - ప్రజలలోటు తత్ఫలితం

(నరసింహాచేపర సత్యనారాయణ)

[రాయలసీమ క్షామమునుగూర్చి ప్రత్యేకముగ ఆంధ్రపత్రికకు శ్రీన. సత్యనారాయణగారు వ్రాసిన వ్యాసాలలో రెండవ వ్యాసం కూడినవ ప్రకటింపబడినది.]

రాయలసీమలోని క్షామము లోకనాటిగా పోయినికావు. దీనికి కారణము కొంత దైవలోపము. మరి కొంత ప్రజలలోటు. హెచ్చు ప్రభుత్వలోపము. ఈ మూడు లోట్లు బాహాటముగా చూచెడివారికెల్ల తేటతెల్లముగా కనిపించుచున్నవి.

దైవలోపము

వర్షములు పడకపోవడము దైవలోపము. దేశసైపర్గిక పరిస్థితులనుబట్టి పరిశీలించి చూచినచో యీ ప్రాంతమునకు వర్షలోపము యీనాటిదే కాదు. గ్రీష్మకరువు తూర్పుకనుములు, మరియొకవంక పడమటికనుములు, బంగాళాఖాతమునుంచిగాని అరేబియాసముద్రమునుంచిగాని బయలుదేరివచ్చెడి జలపూరితమగు మేఘముల నడ్డుటచే వర్షమంతయు కొండలలోపడి ప్రచండ వాయువులచే మేఘములు యీ పీఠభూమిపై నెల్లాచెదరగొట్టబడుచున్నవేగాని నిలిచి వర్షించుట లేదు. ఈ దైవలోపమును తీర్చుటకే, పూర్వపు ప్రభుత్వములవారు పర్వతములపై బడిన వర్షమును వృథాపోనీయక దేశసైపర్గిక పరిస్థితులు గమనించి బ్రహ్మాండమైన చెరువులను త్రవ్వించి ఆయాప్రాంతములకు సస్యానుకూలములు లగునట్లు నీటిపారుదల యేర్పాట్లను చేసియుండిరి. ఆనాటికి వారికిగలిగిన విజ్ఞానముతో ప్రకృతియొసంగిన సహజ సంపదను వారు వృద్ధిపరచుకొని దైవలోపములను మానవప్రయత్నములతో కొంత తీర్చుకొనెడివారు. రాయలకాలమునాడు యీ ప్రాంతములో రెండు వేల చెరువులుండెడివనిప్రతీతి. ఆనాటికాలములో హైదరాబాదు, మైసూరుప్రాంతములు వేటివలె రాయలసీమతో రాజకీయముగా విడియుండలేదు. ఒక్కటే ప్రభుత్వవిధానము. రాయల రాజరికము క్రింద యీ ప్రదేశమంతయు పరిపాలింపబడుటచే, పర్వతపంక్తులన్నియు వీరి యధీనమునే యుండుటచే, యే కొండమీద వర్షించినను, యీ వర్షజలమును కొనివచ్చెడి వాగులను, పెలయేళ్లను, నదులను బంధించి చెఱువులలోనికి మరల్చి నీటిని వృథాగా పరుగెడ్రగానియై పోకుండగ సస్యసమృద్ధి కొరకు వినియోగపరచుకొనెడివారు. పెట్టపై యొక్క చెఱువునిండిన పెట్టదిగువన పరిసరప్రాంతములలోని వివిధగ్రామములలో గల చిన్న చెఱువుల కన్నిటికి ఆజలము చేరుటకు తగు నాళీలుండెడివట. ఇట్లే రాయలసీమలో యుండెడి రెండు వేల చెఱువులకు యొకదానితో యొకటి సంబంధముండి, వాపీ, కూప, తటాకములద్వారా ప్రజలు పాటుబడి సేద్యముచేసి వైశ్యసంపన్నులై యుండినట్లు ఆనాటిచరిత్ర ఋజువు చేయుచున్నది. దైవలోపమువల్ల మేదైన ఒకటి రెండు సంవత్సరములు వర్షములు లేకపోయినను యీ బ్రహ్మాండమైన చెఱువుల క్రింద పండెడు పంట రెండు మూడు సంవత్సరములవరకు ప్రజలకు భుక్తికి పరిపోయేటట్లు సుభిక్షముగా భూదేవి ఫలించి బిడ్డలను పోషించెడిది. చెఱువులు కూడ యొకటి రెండు సంవత్సరములు వర్షించక పోయినను తగిన మరమ్మత్తులో యుండి యొకదాని కొకటి అనుబంధములుగా యుండుటచే జలశూన్యములుగా యుండుట తేటతెల్లపడెడిదికాదు.

నేడా ప్రకృతిసౌకర్యములు శూన్యములైనవి. మైసూరు, హైదరాబాదు, రాయలసీమ లొక్క ప్రభుత్వవిధానము క్రింద పరిపాలింపబడలేదు. వేరు రాజ్యాంగ విధానములగుటచే, మైసూరుప్రాంతములో కొండపై వర్షించేడు వర్షజలము క్రిందయున్న రాయలసీమ తటాకములకు చేరుటలేదు. మైసూరుప్రభుత్వమువారు యీ వాగులలోని జలము అరికట్టి వారి ప్రాంతములోని చెఱువులు నింపుకొని పూర్వపు ప్రవాహపు నాళములను పోగొట్టిరి. ఒక చెఱువులోనుంచి మరియొక చెఱువులోనికి యుండెడి సహజ సిద్ధములైన అనుపను మార్గములు చెడిపోయి యీ వర్షజలము నేడు పరిపరిముఖములపోయి నిరుపయోగముగ పోవుచున్నది. వాపీ, కూప, తటాకము లొక యేటియనావృష్టికే యెండిపోవుచున్నవి.

ప్రజలలోపము

దైవలోపముతో బాటు మనుష్యులోపము కూడ కనబడుచున్నది. బ్రిటిషు ప్రభుత్వ పరిపాలనారంభమునుంచియు యీ రాయలసీమజిల్లాలు మైసూరు, హైదరాబాదు ప్రభుత్వములతో వేరగుటచే యీ ప్రాంతపు నదీజలములపై ఈ రెండు ప్రభుత్వములవారి సమ్మతి లేనిదే రాయలసీమవారికి స్వతంత్రాధికారములేదు. అందుచే నదులపై ఆనకట్ట కట్టుటకుగాని, రిజర్వాయర్లు నిర్మించుటకుగాని, వర్షజలములను వాగులు ఊటల ద్వారా, చెరువులలో నింపుటకుగాని అవకాశము లేకున్నది. కృష్ణానదులు వేరగుటచే భిన్నమార్గముల ఆయా ప్రభుత్వములవారు తీయుచుండుటచే తుంగభద్రానదీజలము సముద్రగామియై పోవుచున్నదే

(2 కాలం చూడుడు)

10,000 మందికి పైగా వాడి పొగడ్త పొందినది.

వీర్యబంధ్

ఏ కారణముచేత పైనా కోల్పోయిన యౌవనమును తిరిగి ప్రసాదించి మిమ్ముల వాసందింపజేయును. స్త్రీపుష్పలనము, పుష్పనష్టము, నపుంసకత్వము, ముదలిశనమును పోగొట్టి, మంచి యౌవ్వనమును కలిగించును. 40 రోజులకు రు. 3-8-0; 20 రోజులకు రు 2/- పీస్కీరు 0-12-0.

(ఉత్తరప్రత్యుత్తరములు రహస్యముగా పంచబడును)

అమృతరత్నాకర ఫార్మసీ, 53, గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు.

ఆయుర్వేదవైద్యులకు

మంచి సదుపాయములు

22సం॥ అనుభవం. అందుచే మాఔషధాలు అత్యద్భుతముగా పనిచేయుచున్నవి.

వైద్యులకు, పెద్ద ఆర్డర్లు యిచ్చువారికి మంచి కమీషన్ యివ్వబడును.

సింధూరములు, లేహ్యాలు, అసవారిష్టములు భస్మములు, దొరకును.

చరకాశ్రమము, 5, అగ్రహారం, గుంటూరు.

బళ్లారిజిల్లా తప్ప రాయలసీమ & నెల్లూరుజిల్లాలకు సోలేఏజంట్లు:

నేషనల్ మెడికల్ హాల్, కర్నూలు.

గర్భాశయవ్యాధులకు

పేరుపొందినవరసాయనము

ఏజంట్లు

తటవర్తివెంకటరత్నం బ్రదర్సు, భీమవరం.



గొప్ప విడుదల

ఫేమస్ ఫిలిమ్సు అండ్ స్టార్ కంబైన్సువారి

కృష్ణ ప్రేమ

(తెలుగు)

నటీనటులు:—సూర్యకుమారి - శాంతకుమారి, భానుమతి - అద్దంకి మొదలైనవారు

బెంగుళూరు - మూవిలాండు నందు

ది 1943 సెప్టెంబరు 9-వ తేదీనుంచి

మైసూరు - న్యూ ఓపేరాలో

విడుదలకు వేచియుండును.

మైసూరు ఫిలిం కార్పొరేషనువారి విడుదల

గాంధీనగరం — బెంగుళూరు

మద్రాసు

యుద్ధసేవల ప్రదర్శనం

వద్ద విజయం ఏవిధంగా సాధించేది చూచుటకు

మంచి అవకాశం

అంతే గాక నెం. 1 రు స్టాలులో నున్న

యునైటెడ్ మోటార్సు (కోయంబత్తూరు) లిమిటెడ్.

వారివద్ద దిగువ తెలిపిన విషయములను గూడ చూడవచ్చును.

మామూలుగానే, 4 నుంచి 16 వారాలవరకు సుఖంగా క్షౌరంచేసికొన వీలగు మంచి పదునైన, రేజరు బ్లేడులు, ప్రపంచములోకెల్ల శ్రేష్ఠమైనవి, ఆసియాఖండము యెట్లు తయారుచేయబడినదో చూడవచ్చును.

మరియు 2½ సంవత్సరాలు నాగాలేకుండా, ప్రతిరోజు వాడినా, మొదటి క్షౌరం యెంత సుఖంగా వుంటుందో తిరుగాత గూడ అంతే సుఖాన్నిచ్చు బ్లేడులను కూడా చూడగలరు.

ముడి ఉక్కు కొద్దిగా మాత్రమే చరఫరా యగుటవల్ల యీ బ్లేడులు తయారుచేయు విధం, కొద్దిరోజులవరకే యీ పై స్టాలువద్ద చూపబడును.

ఇవే గాక, యింకా యితర విచిత్రపనులతో పాటు కోయంబత్తూరులో మా కార్మాగారమునందు తయారుచేయబడిన, ఎలక్ట్రిక్ మోటార్లు, రేడియో భాగాలు, వగైరాలు గూడ చూడవచ్చును.

అవసరమైనచో, విద్యార్థులకు తదితర బృందములకు ప్రత్యేక ప్రదర్శనపు యేర్పాట్లు చేయబడును.

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.

ఆంధ్రదేశ వార్తలు

(మా విలేఖరులవద్దనుండి)

కడప

సెప్టెంబరు 6:— ఈ నెల 4 వ తేదీన కడపలో శ్రీ రామావిలాససభివారు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ సహాయార్థమై సారంగధర నాటకము ప్రదర్శించి ఖర్చులు పోను రూపాయలు రెండువందలు ఒసంగిరి.—

ప్యావలి

సెప్టెంబరు 6: — ఈ గ్రామంలో వర్షములు ప్రతిదినం వెయ్యిమంది దీనులకు అన్నదానం గావించుచున్నారు. స్థానిక పంచాయితీ బోర్డువారు తమ సిబ్బందికి ఇస్తున్న 1 రూపాయి కరువుబత్తెమును రెండు రూపాయిలకు హెచ్చించారు.—

తుని

సెప్టెంబరు 5:- పంచాయితీబోర్డు అధ్యక్షులు వాడపల్లి కృష్ణంరాజుగారి యాజమాన్యమున శ్రీబుడా కనకలింగేశ్వరరావు, పులిపాటి వెంకటేశ్వర్లుప్రభృతులు పాండిత్యోద్యోగనాటకమును ప్రదర్శించి నూరురూపాయలు రాయలసీమ క్షామనిధికి విరాళముగ నిచ్చిరి.

అంపాపురం

సెప్టెంబరు 5:—నిన్నటిదినం ఈగ్రామస్థులు పెద్ద ఊరేగింపుజరిపి శ్రీ బొమ్మరెడ్డి వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతను ఒకసభ జరిపిరి. నేత్రాలు గ్రంథాలయం అనుపేరుతో ఒక గ్రంథాలయమును స్థాపింప నిర్ణయింపబడెను. ఈపురి శ్రీమన్నారాయణగారు గ్రంథాలయప్రారంభోత్సవం జరిపారు.

రాజమహేంద్రవరము

సెప్టెంబరు 6: — నిన్నరాత్రి విక్రమ హాలులో 'హిందీసౌగంధ' సత్రప్రదానోత్సవము శ్రీ పాలళోడేటి సూర్యప్రకాశరావుగారి యధ్యక్షతక్రింద జరిగెను.

ఈ సందర్భమున ధైవవరము హిందూస్థానీ ప్రేమీమండలివారు శరత్ బాబుచే రచింపబడిన పూజారిణి అను హిందీ నాటకమును జయప్రదముగా ప్రదర్శించిరి.

తెనాలి

సెప్టెంబరు 6:— తెనాలి డిప్యూటీ కలెక్టరు శ్రీ వి. శివశంకరంపిళ్లెగారు పార్థివపురం బదిలీగాబడిన సందర్భంలో వారి గౌరవార్థమై తెనాలి చె.చిహోర్టువారు అల్పాహారవిందు గావించిరి.

శ్రీ శివశంకరంగారి గౌరవార్థమై తెనాలి న్యాయవాది ప్రముఖులు రావుసాహెబ్ చింతమళ్లెని శివరామయ్యచౌదరిగారు భోజనపువిందు గావించిరి.

బరంపురం

సెప్టెంబరు 4:—వినాయకచవితి పండుగ సందర్భంగా గత దినము యిన్పట ఒరిస్సా ప్రభుత్వమువారు 8 ప్రత్యేకస్థలముల నీవారికి షుమారు 2000 మందికి అన్నదానము చేసిరి.

వారణాసినగరులై యిచ్చట నిత్యము ఉదయము నిరుపేద కతిక దరిద్రులకు అంబలివండి పంచిపెట్టబడుచున్నది. కొంతమంది ఉత్సాహపు యువకులు యీ పనికి పూనుకొని కృషిచేయుచున్నారు.

వెదుకుపల్లి

నిడుబ్రోలు, సెప్టెంబరు 4:—

స్థానిక శ్రీ ఆర్యవైశ్య యువజన వ్యాయామసంఘం సమావేశము శ్రీకన్యకాపరమేశ్వరీ పశ్చిమలో శ్రీ నందిపాటి అంజయ్యగారి అధ్యక్షతక్రింద జరుపబడి శ్రీయుతులు వెంకటనరసింహారావుగారు అధ్యక్షులుగాను శ్రీ తూనుగుంట్ల సత్యనారాయణగారు కార్యదర్శిగాను శ్రీయుతులు బి. సుబ్బారావు, వెంకటరావు, జి. హనుమంతరావు, జి. నారాయణమూర్తిగార్లు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొనబడిరి.

యాదువల్లి

సెప్టెంబరు 5:— రేపల్లె తాలూకా, యాదువల్లి గ్రామములో శ్రీ సత్యనారాయణ గ్రంథాలయ ప్రథమ వార్షికోత్సవము కడచిన వారము గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతను జరుపబడెను. కీ॥ శే॥ శ్రీ రంకమామిడి సత్యనారాయణశర్మగారి చిత్రపటము అధ్యక్షునిచే గ్రంథాలయమున స్థాపింపబడెను. గ్రంథాలయమునకు శ్రీ చింతల సీతారామయ్యగారు అధ్యక్షులగను శ్రీ బొలిశెట్టి పూర్ణచంద్రరావుగారు, కార్యదర్శిగను శ్రీ చింతల రుద్రయ్యగారు కోశాధ్యక్షులుగను ఎన్నుకొనబడిరి.

చీరాల రైల్వే వాచ్‌మన్ అరెస్టు

చీరాల, సెప్టెంబరు 5:—

యీ పురి రైల్వే వాచ్‌మన్ నిన్నటి రాత్రి న్యూటియంగుండి పూర్తిగా రైల్వే ఫ్లాటుఫారంమీద త్రాగి ఒకస్త్రీని నిందావాక్యములతో అవమానించుచుండెను. స్టేషనుమాస్టరు దానికి అభ్యంతరపరచగా, వారిమీద స్టేషనుమాస్టరును కొట్టుటకు ప్రయత్నించెను. వెంటనే స్టేషనుమాస్టరు పోలీసువారికొరకు పంపగా, పోలీసువారు ఆతనిని అరెస్టుచేసి తీసుకొనిపోయిరి.

కడపలో రేషనింగు

ముఖ్యపట్టణాల్లో రేషనింగుకు ఏర్పాటులు

(మా విలేఖరులవద్దనుండి)

కడప, సెప్టెంబరు 6:—

కడపలో ప్రారంభింపబడిన రేషనింగు స్కీము విషయమై కడపజిల్లా కలెక్టరుగారైన డబుల్‌యు. హెచ్. మిచ్చిల్‌గారు మా విలేఖరితో చర్చించుచు ఆస్కీములోని లోపములను సరిదిద్ది ప్రజలకు సమానముగా బియ్యము బట్వాడా అగుటకై తాను అన్ని ప్రయత్నములను జాగరూకతతో చేయుచున్నాననియు, ప్రొద్దుటూరు టౌనులో ఇప్పుడే రేషనింగు ప్రారంభించు ఉద్దేశము లేదనియు, ఈజిల్లాలోని పట్టణములలో ప్రజలను లెక్కింపవలెనని ప్రభుత్వమువారినుండి ఉత్తరువు వచ్చినదనియు జిల్లాలోగల పెద్దపట్టణముల యందంతట రేషనింగు ప్రవేశపెట్టవలెనని ప్రభుత్వంవారు యోచించుచున్నారనియు తెలిపిరి.

కో ఆపరేటివ్ శాఖక్రింద పనిచేయు బియ్యమువిక్రయశాలలలో అధికారులకు కొప్పవారికి తుంచిబియ్యము ఒసగబడుచున్నదనియు, ప్రజాసామాన్యమునకు మాత్రము తక్కువకమైన బియ్యము విక్రయింపబడుచున్నదని కలెక్టరుగారికి రూపగా కలెక్టరుగారు అందువిషయమై విచారణ జరిపెదననియు, భాగ్యవంతులకుగాని లేక వీరలకుగాని అధికారులకుగాని ఆనధికారులకుగాని బియ్యము విక్రయించుటలో తారతమ్యము చూపుట తాను సహింపననియు జిల్లాకలెక్టరుగారు తెలిపిరి.

కృష్ణా జిల్లా ఆహారకమిటి

మెట్టతాలూకాలకు ధాన్యం సప్లయి చేయవలెనను కోరిక

బెజవాడ, సెప్టెంబరు 4:—

మొన్నటిదినం జనాబు మహబూబు అలీబేగ్ గారి అధ్యక్షతను కృష్ణాజిల్లా ఆహారకమిటి సమావేశం జరిగినది.

ఈ కమిటీకి కోఆప్టు చేసుకొనుటకు అట్టిపెట్టిన స్థానములలో ఒక స్థానమునకు శ్రీ అనుమోలు అప్పయ్యగారు ఎన్నుకోబడిరి.

ఈ జిల్లాలో బెజవాడ, గన్నవరం తాలూకాల్లోని మెట్టప్రాంతాలలోను నందిగాను, తిరువూరు, నూజివీడు తాలూకాల్లోను, రెండు సంవత్సరములనుండి వర్షాలు లేకపోవుటచేత, కరువులకిందనూగాని పంటలు మామూలు మెరకపంటలుకూడా పూర్తిగా దెబ్బతిన్నవి ఈ సంవత్సరంకూడా వర్షాలు లేకపోవుట చేత పంటలుపోయి కరువుపరిస్థితులు యేర్పడ్డాయి. కాన జిల్లాలోని డెల్టాప్రాంతాలలో ఆహారపదార్థాలు మిగులు వున్నప్రాంతాలనుండి పైనదిగురించిన మెట్టప్రాంతాలకు తక్కువగా ఆహారపదార్థములను ఎగుమతి చేయవలసినదిగా జిల్లాకలక్టరుగారిని కోరుచు ఒక తీర్మానం చేయబడెను.

ప్రభుత్వంవారు ప్రజాభిప్రాయమునకును ప్రకటించిన ఎస్టేటులన్నిటిని ఆక్టు పరిధిలోనికి తెచ్చి అవసరమైన సవరణలను సూచించుటకు యీ క్రింది సబ్‌కమిటీ ఎన్నుకోబడెను. 1. జనాబ్ మహబూబ్ అలీబేగ్ ప్రెసిడెంటు, 2. శ్రీ సి. రాజగోపాలాచారిగారు 3. ఎ. జెంకట్రామశాస్త్రిగారు.

మార్కెటురేటుప్రకారం ధాన్యం కొనవలెనను కోరిక

నిడుబ్రోలు, సెప్టెంబరు 4:—నిడుబ్రోలు డివిజన్ కో ఆపరేటివు సేలుసొసైటి మహాజనసభ శ్రీగోగినేనికృష్ణమ్మనారాయణగారి అధ్యక్షతక్రిందనిడుబ్రోలు ప్రభాత్ టాకీహాలులో జరిగెను. ఈప్రాంతములలో గ్రెయిన్ పర్చేజింగ ఆఫీసరు రైతుల ధాన్యాన్ని బలాత్కారముగా తక్కువ ధరలకు తీసుకొనుటను విమర్శించుచూ తీర్మానించబడెను.

మార్కెటురేటు ప్రకారం రైతులకు ధాన్యముధర కట్టియివ్వవలెననియు, కంట్రోల్డుసరుకులు బండిపట్టాలు గుడ్డలు వగైరా సరుకులు రైతుల వుపయోగార్థము కోఆపరేటివు సంస్థలకు యిప్పించవలయునని ప్రభుత్వమునుకోరుచు తీర్మానించబడెను.

పిఠాపురంలో అదిఆంధ్రబాలురవసతి గృహము

పిఠాపురం, సెప్టెంబరు 3:—

పిఠాపురంలో మహారాజావారి సహాయముచేత ఆదిఆంధ్రబాలుర వసతిగృహము పెద్దాపురం డిప్యూటీ కలెక్టరువారి సన్నిధిని ఈ నెల 1 వ తేదీ సాయంకాలము తెరవబడెను. పిఠాపురం హైస్కూలు హెడ్మాష్టరు శ్రీ చిల్లరిగ భీమసేనరావుగారు విద్యార్థుల విధులగురించి, గ్రామశిక్షణగురించి ఉపన్యసించారు. వసతిగృహములో యిరువదిమంది విద్యార్థులున్నారు. అందు 11 మంది యస్. యస్. యల్. సి. పిఠాపురం వాస్తవ్యులు శ్రీ దాసరి రామారావుగారు మేనేజరుగా నియమించబడిరి.

మద్రాసు కార్పొరేషను

స్టాన్లీ వాయిడక్టు మరమ్మతు పూచీ భరించదు

మదరాసు, సెప్టెంబరు 8:—

మదరాసు కార్పొరేషను సంఘ సాధారణసభ నిన్నసాయంకాలం మేయరు సి. తాదులింగముదల్యారుగారి అధ్యక్షతను సమావేశమయినపుడు ముందుగ డి. బ. ఎం. సి. రాజాగారి మరణమునకై విచారం తెల్పుచు తీర్మానము గావించబడెను. వారి యుదల గౌరవార్థము సభ 5 నిముషములు నిలిపివేయబడెను.

బెంగాలుకు సహాయం

బెంగాలులో తిండిలేక చస్తున్నవారికి సహాయం చేయుటకు కార్పొరేషనువారు రూ 1000 చందా యివ్వవలెనని జి. శెల్వపతి చెట్టిగారు ప్రతిపాదింపగ, టి. జి. లక్ష్మణస్వామి మదల్యారుగారు బలపరుచగ అంగీకరించబడెను. పలువురుసభ్యులు ఈ తీర్మానంపై మాట్లాడిరి. తియబొల్డుగారు మాట్లాడుచు చన్నరాష్ట్రమున అనేకవందల ఎకరములు భూశీస్థలము వుందనియు, అందు పంటలు యెకుక్కడగ పండించాలనియు తెలిపిరి.

"స్టాన్లీవాయిడక్టు వంతెన నిర్మించునపుడు దానితో కార్పొరేషను జోక్యం కలిగించుకోరాదన్నందునను, యిపుడు మరమ్మతులు జరిగినా అది అట్టే కాలం నిలవియుండేటట్లు అగుపడనందునను, దాని నిర్మాణమే సంతృప్తికరంగా లేనందునను, దాని మరమ్మతు ఖర్చులుగాని, నిర్వహణం పూచీగాని కార్పొరేషను వహించదు" అను తీర్మానమును తియబొల్డుగారు ప్రతిపాదింపగ అంగీకరించబడెను.

సభలో తగినంతమంది లేనందున సభ అంతటితో ముగింపబడెను.

రాకపోకలు

మదరాసు, సెప్టెంబరు 8:—

విజయనగరం మహారాజకుమార్ సర్ విజయగారు నిన్నరాత్రి విజయనగరమునకు వెళ్లిరి.

మదరాసు బిమ్ప్ ఏ. యం. హోలిస్ గారు నిన్నరాత్రి బెంగ్లూరుకు వెళ్లిరి.

చెట్టినాడు కుమారరాజా సర్ యం. ఏ. ముత్తయ్యచెట్టియార్ నిన్నరాత్రి ఢిల్లీనుండి చెన్నపురికి తిరిగివచ్చిరి.

డి. బ. సి. పి. కరుణాకరమీనన్ గారు మదరాసు ఏరియా ఆహార కంట్రోలరు నిన్నరాత్రి బెంగ్లూరుకు వెళ్లిరి.

సాయి మహాసమాధి

శ్రీ సాయిబాబా మహాసమాధి ఉత్సవములు యీనెల 29 నుండి అక్టోబరు 8 వరకు 126 బ్రాడ్‌వేరోడ్డు, మైలాపూరు నందు జరుగునని అ. భా. సాయిసమాజ అధ్యక్షులవారు తెల్పుచున్నారు.

చెన్నపురి ఆంధ్రమహాసభ

హైదరాబాదు నైజాం కళాశాల అధ్యాపకులు శ్రీ యస్. వి. శాస్త్రిగారు రేపు (గురువారం) సాయంకాలము 6 గంటకు పైసభా భవనం వి.పి. హాలులో వాస్తవిక కవిత్వము గురించి ఉపన్యసించెదరు.

వేడనలో గాయక సార్వభౌమునికి సన్మానము

బందరు, సెప్టెంబరు 6:—

బ్రహ్మశ్రీ గాయకసార్వభౌమ పాకపల్లి రామకృష్ణయ్యపంతులుగారి షష్ట్యబ్ది సన్మానమహోత్సవము నిన్నటిరోజున వేడనపురవాసులచే, నాగస్వరకోవిద దాలిపర్తి పిచ్చి వారిసోదరుల యాజమాన్యమున వేడనగ్రామములోని దయానంద ఆశ్రమమునందు జరుపబడెను. సన్మానసభకు భట్టజ్జాన కోటయ్యగారు అధ్యక్షత వహించిరి. శ్రీ పంతులు గారికి విలువగల కాశ్మీరము పట్టుశాలువ, రూ 116 లు కట్నమును బహూమతించిరి. శ్రీ రామకృష్ణయ్యగారు గానకళకు చేసినసేవను ప్రశంసించుచూ శ్రీ కాళిపట్నపు నరసింహమూర్తిగారు ఉపన్యసించిరి. శ్రీ పంతులుగారు జవాబిచ్చుచూ ఆనాడు జరిగిన సన్మానము తమ గురువర్యులచే ఏర్పరుపబడిన గానసభమున కును గానకళకును చెందవలసియున్నదని నుడివిరి.

కీ॥ శే॥ వెనుమర్తి గోపాలకృష్ణ అవధానులుగారు

తెనాలి, సెప్టెంబరు 6:—

గుంటూరు మండల వేదప్రవర్తక విద్వన్మహాసభ పరీక్షాధికారులు శ్రీ వెనుమర్తి గోపాలకృష్ణావధానులుగారు నిన్నటిరోజున తెనాలిలో 85 వ యేట కాలధర్మము కొందిరి.

కీ॥ శే॥ వై. భద్రాచార్యులుగారు

రాజమహేంద్రవరం, సెప్టెంబరు 6:—

శ్రీ వై. భద్రాచార్యులుగారు 5 దినముల క్రిందట రామచంద్రపురములో మరణించిరి. వీరు ఈ ప్రాంతాలలో గొప్ప పేరుపడినవనటులు.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, సెప్టెంబరు 8:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్టాగిడ్డంగులు)		
క్రొత్తరకం మెషీన్‌పప్పు ఆఫీసురకం		
,, ,, ,,	84-0-0	87-0-0
,, బజారుధర ,,		96-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి నెయ్యరకం		173-0-0
ఎక్స్‌పెల్లర్		190-0-0
తెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి		16-4-9
ఆముదము (మిల్ డిలెవరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం		198-0-0
పక్కా		
కానూయ	48-15-8	46-5-2

బంగారు వెండి ధరలు

చెన్నపురి, సెప్టెంబరు 8:— 1-0 గం.

పవరను 1-కి (బోరు ధర)	51-2-0	
పవరను 1-కి (చిల్లర ధర)	51-4-0	
పెట్లా బంగారు (తులం)	71-0-0	
వీసువెండి తులను 100-కి (రెడి)	116-8-0	
వండి తులం 1-కి	1-3-0	

స్వదేశీ మిల్లు నూలు

మద్రాసు, సెప్టెంబరు 8:—

జపాను పట్టుబలె కనబడునూలు (5 పౌనుల కట్ట) రు. అ. పై.		
54/2 నిప్పాన్ చలవరకం		37-0-0
జపాను రెయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట)	150 (ఏ)	స్టాకులేదు
(150 నెం. 1) తోతి		,,
2/150 స్టార్ ఎలిఫెంటు (10 పౌనులు)		
జపాను రెయాన్ నూలు		స్టాకులేదు
మధురమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు		18-12-0
40 నెం. (5 పౌ॥ కట్ట) బూడిదరంగు		స్టాకు లేదు
80 నెం (5 పౌనులు) బూడిదరంగు		21-6-0
60 నెం (5 పౌనులు)		28-4-0
(కోయంబత్తూరు మిల్లునూలు)		
మదరాసు ధరలు		
20 కొచ్చిన్ (10 పౌ॥ కట్ట)		స్టాకులేదు
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)		17-12-0
40 నెం కామధేను (10 పౌ)		24-8-0
40 నెం కొచిన్ (10 పౌను)		స్టాకులేదు
50 నెం పయనీరు (5 పౌ)		23-0-0
60 నెం కొత్తారి		22-8-0
60 నెం ధనలక్ష్మి (5 పౌ)		స్టాకులేదు
80 ఎస్. నెం కొచ్చి (5 పౌ)		,,
80 నెం. పయనీరు (5 పౌనులు)		32-0-0
80 నెం.		31-0-0
100 నెం. పయనీరు		50-0-0
,, ,, ఇతర రకాలు		47-0-0
28 నెం (10 పౌ)		20-4-0
30 నెం ,,		21-4-0
32 నెం ,,		21-8-0

రైళ్లు రాకపోకలు

సెంట్రల్ యం. యస్. యం. రైల్వే

బండ్లపేరు	బయలుదేరు వేళ	వచ్చువేళ
కలకత్తా మెయిలు	సా. 5 20	ఉ. 8 50
గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెస్	ఉ. 7 40	రా 7 35
కుర్దారోడు ప్యాసింజరు	రా. 7 40	ఉ. 12 10
నాన్తేరు ప్యాసింజరు	ఉ. 8 50	రా. 7 15
బొంబాయి మెయిలు	సా. 6 35	ఉ. 6 40
,, ఎక్స్‌ప్రెస్	ఉ. 7 30	సా 7 50
కేణిసంట ప్యాసింజరు	—	ఉ. 9 50
బెంగ్లూరు మెయిలు	రా. 8 15	ఉ. 6 20
బెంగ్లూరు ఎక్స్‌ప్రెస్	మ. 10 35	మ. 4 40
బెంగ్లూరు ప్యాసింజరు	ఉ. 6 0	రా. 10 0
బెంగ్లూరు ప్యాసింజరు	రా. 9 5	ఉ. 6 0
అరక్కోణం ప్యాసింజరు	సా. 5 30	—

యస్. ఐ. రైల్వే సెంట్రల్

నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా. 8 0	ఉ. 6 55
మల-కో. ఎక్స్‌ప్రెస్	రా. 7 10	ఉ. 7 18
ఎగ్మూరు		
ఇండోసీలోనుఎక్స్‌ప్రెస్	రా. 8 15	ఉ. 7 40
మెట్రోటప్యాసింజరు	ఉ. 6 20	రా. 7 25
మధుర పాల్సెప్యాసిం	రా. 10-45	ఉ. 6-45
కార్డులైను		
తిరుచినాపల్లి ఫా॥ ప్యా॥	—	సా. 4 0
తిరువేంద్రంఎక్స్‌ప్రెస్	రా. 7 30	ఉ. 7 5
ధనుష్కోటి ఫా॥ప్యా॥	ఉ. 10 15	మ. —
బీచి		
కుంభకోణం ప్యాసింజరు	సా. 5 55	ఉ. 9 24

రాజకీయఖైదీ విడుదల

తెనాలి, సెప్టెంబరు 6:—

తెనాలితాలూకా వడ్లమూడి వాస్తవ్యులు శ్రీ గోళ్లమూడి పిన్నయ్యచౌదరిగారు తమ శిక్షాకాలమును పూర్తిగా గడపి బళ్లారిజైలునుండి విడుదలగాబడి నిన్నటిరోజున తెనాలికి వచ్చిరి.

ఉచితము

బంగారం ప్రియంకావటంవల్ల లాహోరు ఫాన్సీ న్యూగోల్డు వర్క్సువారు, తమచే తయారుచేయబడిన ఫ్యాన్సీ న్యూ గోల్డు ఆభరణాలను తయారుచేసే ప్రజల కోరికను యీడేర్చిరి. అందుకని ప్రతి సామాన్యమనిషి వివాహాది శుభకార్యాలకు అసలు బంగారంతో అన్నివిధాలా కూడ తులతూగు యీ ఆభరణాలను ధరించి, ఆడంబరంగా నుండవచ్చును. నెలకు రు. 50 మొదలు రు. 200 వైన, ప్రతిపట్టణంలోను ఏజెంట్లు కావలెను. ఒకజత గాజులు, ఒకజత కమ్మలు, రెండు ఉంగరాలు, ఒక తాయిత్తు, రు. 6 పంపిచే శాంపిల్సుగా పంపబడును. నచ్చనిచో డబ్బు వాపసు చేయబడును. ఏజన్సీమరతులు, క్యాటలాగు ఉచితము. 4 (2-80)

FANCY NEW GOLD WORKS,
Post Box 232, (A. P, M) Lahore

పీ వెంట్రుకలను కాపాడుటకు సాధనము

మీ వెంట్రుకలను కాపాడుకొనటం మీ చేతుల్లోనే వుంది...చాలా సులభం. కేశములు పెరగటానికి చాలా తోడ్పడుతుంది. వాటి అందాన్ని కాపాడుతుంది—ఒక సీసా

కామినియా నూనె (రిజిష్టర్డు)

ఆపని చేస్తుంది...మరపురానిది...దాని అద్వితీయమైన సువాసన — పేరుకు తగినట్లు పని చేస్తుంది.

1 సీసా రు. 1. 3 సీసాలు రు. 2/13.

ఒటో డెల్ బహార్ (రిజిష్టర్డు)

అది మనోహరమైన అత్తరు - అసాధారణమైనది, దానితో పోల్చదగినది యింకొకటి లేదు.

½ బా॥ సీసా రూ. 1/8/- డ్రాం సీసా రూ. 0-14-0

హోల్ సేలంట్లు:—

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,
బొంబాయి, 2. No. A

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించుటయే. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా రూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుపడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

భారతీయ పరిశ్రమల అన్ని శాఖలలో

అజాక్స్

శ్రేష్ఠమైన అజాక్స్ పూతచిత్రిక సాధనాలకు, శ్రేష్ఠత గణింపబడే అన్ని పరిశ్రమలలోనూ గిరాకీ కలిగింది. కొయ్య, లోహము, తోలుపరిశ్రమలు అజాక్స్ పూతచిత్రిక సాధనాలను ఎక్కువగా ఉపయోగిస్తున్నవి.

ఫ్లింట్ (ఇసుక) గార్నెట్ ఎమెరీ అజాక్స్‌నెట్ వేపరు గుడ్డ డిస్కులు రోల్సు బెల్టులు తేపులు వగైరా., వగైరా.

అజాక్స్ ప్రొడక్ట్స్ లిమిటెడ్.
106, ఆర్మీనియన్ వీధి
మద్రాసు.

మేనేజింగు యేజంట్లు:
మురుగప్ప అండ్ సన్సు

దక్షిణ ఇండియాకు హోల్ సెల్లింగ్ ఏజంట్లు:
మార్షల్ సన్సు అండ్ కో (ఇండియా) లిమిటెడ్
పోస్టుబాక్సు నెం. 141 — — — మద్రాసు.

A. S.—K. 8



ఇది కావేరీ పుణ్యనదిమీది బ్రహ్మాండమైన మెట్టూరు డాం. ఈ డాం అప్రతిమానమైన, ఇంజనీరింగు విధానం తుల, అద్భుత నిర్మాణకార్యము. ఈనిర్మాణము పెక్కు గొప్ప పరిశ్రమలకు, ఉత్పత్తులకు యింతో ప్రోత్సాహమొసంగియున్నది. అట్టి వినిర్మలమైన పరిసరములలో పెద్ద రసాయనములను తయారుచేయు యిండియాలోని బ్రహ్మాండమైన కంపెనీలకు సమానముగా మెట్టూరు కెమికల్ అండ్ ఇండస్ట్రియల్ కార్పొరేషను లిమిటెడ్ వారు ఆధారభూతమగు రసాయనముల తయారుచేయుటకు గొప్ప ఫ్యాక్టరీ నొకదానిని స్థాపించియున్నారు. వారి "కావేరి బ్రాండ్" ట్రేడుమార్కు నాణ్యతకు చిహ్నము. విదేశములనుండి దిగుమతి కాబడినవాటితో యిదివరకే సమాన హోదాకలిగిన వారి టేబిల్ కెమికల్సు, పరిశుభ్రతకు, సర్వ సమానత్వమునకు, నాణ్యదనమునకు సుప్రసిద్ధములై యున్నవి.

ఆధారభూతమగు రసాయనములు

ది మెట్టూర్ కెమికల్ అండ్ యిండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్
మేనేజింగు ఏజంట్లు:
మెట్టూరు డామ్ శ్రీనివాసాయ బ్రదర్స్ లిమిటెడ్ ట్రిచినాపల్లి దక్షిణ భారత

FAS ST-1-6

మద్రాసు ఆఫీసు: 120 ఆర్మీనియన్ వీధి, పి. టి మదరాసు.